

## మత్తడి దూకుతున్న కాలువ

**చిన్నశంకరంపేట, జూలై 22, ప్రభాతవార్త:** రెండు రోజులుగా కురిసిన వర్షానికి చెరువులలోకి నీరు చేరుతుంది. రైతులు వరి నాట్లను వేస్తున్నారు. మండల పరిధి చెన్నాయిపల్లి వద్ద ఉన్న సున్నం కాలువ నీరు చేరి మత్తడి దూకుతుంది. కాలువ నీరు అంబాజీపేట, చిన్న శంకరంపేట శివారులో ఉన్న పెద్ద చెరువుకు నీరు చేరుతుంది.




మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


## రుణమాఫీ పత్రాలను సంఘంలో అందించాలి

**రామాయంపేట పిఏసిఎస్ చైర్మన్ బాదె చంద్రం**

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 22, ప్రభాతవార్త :** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పంట రుణమాఫీ పథకానికి సంబంధించి రామాయంపేట పిఏసిఎస్ పరిధిలో రుణమాఫీ అయిన రైతులు సంబంధిత పత్రాలు సమర్పించి, డబ్బులు పొందాలని పిఏసిఎస్ చైర్మన్ బాదె చంద్రం సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రామాయంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ప్రభుత్వం ప్రకటించిన 9.12.2023 నాటికి లక్ష రూపాయల వరకు అప్పు ఉన్న ఖాతాదారులు 1087 మంది ఉండగా, వారి పూర్తివివరాలు ప్రభుత్వానికి అందించామన్నారు. అందులోనుండి 587 మందిని లబ్దిదారులకు గుర్తించి వారికి సుమారు రూ.2,08,65,802 మొదటి విడతలో భాగంగా ఈనెల 18న విడుదల చేసింద న్నారు. రుణ మాఫీ అఇన రైతులు తమ ఆధార్కార్డు కలర్ జిరాక్స్, పాస్బుక్ కలర్ జిరాక్స్, 3 ఫోటోలు, పహాణి -1బి, ధరణి ఈసీలను తీసుకొని పిఎసిఎస్ కార్యాలయంలో సమర్పించి తమ రుణమాఫీ డబ్బులు పొందాలన్నారు. ఇందులో రుణమాఫీ కానీ వారు సమీప వ్యవసాయ శాఖ అధికారిని సంప్రదించి మీయొక్క వివరాలు వారి ద్వారా తెలుసుకోవాలని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ

## సైబర్ నేరాల నియంత్రణకు కృషి చేయాలి

**సైబర్ క్రైమ్ ఎసిపి శ్రీనివాస్**

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

సైబర్ నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సైబర్ క్రైమ్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. సీపీ డా. అనురాధ ఆదేశాల మేరకు సోమవారం సీపీ కార్యాలయంలో ట్రైండింగ్ సైబర్ నేరాలుపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. తక్కువ కాలంలో పెట్టుబడి పెడితే ఎక్కుల లాభాలు వస్తాయని.. పార్ట్ టైం ఉద్యోగాలు, ఫెడెక్స్ ఇతర కొరియర్ తదితర సైబర్ నేరాలుఎఓ ఎక్కువగా జరుగుతున్నాయని వాటి బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సైబర్ నేరాల నియంత్రణకు సైబర్ నేర బాధితులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. జిల్లాలో జరిగే సైబర్ నేరాలను ఎక్కడికక్కడ నియంత్రించేదుకు కృషి చేయాలన్నారు. సైబర్ కేసుల్లో పూర్తి స్థాయి అధారాలు సేకరించి నేరస్తులను గుర్తించడం, నేరగాళ్లకు శిక్షపడేలా చేయడం బాధితులకు న్యాయం చేయడానికి సైబర్ వారియర్స్ చాలెంజ్గా తీసుకోవాలన్నారు. సైబర్ నేరాలలో ఫ్రీజ్ అయిన డబ్బులను త్వరగా ఇప్పించేవిధంగా సైబర్వారియర్స్ కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో సైబర్ వారియర్స్, సైబర్ క్రైమ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయ చట్టాలపై అవగాహన అవసరం

**జిల్లా చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రజీమున్నిసా బేగం**

**చిన్నశంకరంపేట, జూలై 22, ప్రభాతవార్త:**



మాట్లాడుతున్న రజీమున్నిసా బేగం

విద్యార్థులకు న్యాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా చీఫ్ లిగల్ ఎయిడ్ కౌన్సిల్ రజీ మున్నిసాబేగం అన్నారు. సోమవారం చిన్నశంకరంపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలు, సీసీ కెమెరాలు ప్రాముఖ్యత, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, మత్తు పదార్థాలువంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలను వివరించారు. బాల్యవివాహాలు చేసుకోవడంవల్ల మానసిక, శారీరక ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ఎవరైనా చట్టాలకు లోబడి నడుచుకోవాలన్నారు. పట్టుదలతో చదివి తల్లితండ్రులు,ఉపాధ్యాయులకు పేరు తేవాలన్నారు. విద్యార్థులు కలిసి మెలసి మెలగాలన్నారు. విద్యార్థినీల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, అమర్యాదగా ప్రవర్తిస్తే వెంటనే పోలీసులకుగాని, ఉపాధ్యాయులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థులు చదువు తో పాటు అన్ని రంగాల్లో రాణించాలని, మీలోఉన్న నైపుణ్యాన్ని బయటకుతీసి కష్టపడాలన్నారు. మత్తు పదార్థాలకు, చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని, వాటి జోలికి పోకూడదన్నారు. మీ చుట్టూ పరిసర ప్రాంతాలలో మత్తు పదార్థాల క్రయ,విక్రయాలు జరిగినట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.తల్లితండ్రులు మైనర్ విద్యార్థులకు ద్విచక్ర వాహనాలు, కార్లు ఇవ్వడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని. వాహనం నడుపుతూ పట్టుబడితే తల్లితండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. 18సంవత్సరాలు నిండిన ప్రతిఒక్క విద్యార్థినిని తల్లితండ్రులు చదివిం చాలని, బాల్య వివాహాలు చేపడితే విద్యార్థులు 1098కి ఫోన్చేసి సమాచారం అందించాలని తెలి పారు. జిల్లా న్యాయ సేవా సమితి ఆర్థికంగా వెనుక బడిన వారు వృద్ధులు, ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా న్యాయ సహాయం చేస్తుందని, ఎలాంటి సమస్య లున్నా న్యాయసేవా సమితికి దరఖాస్తు చేసుకోవా లన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లిగల్ అథారిటి కౌన్సిలింగ్ సిద్దాగౌడ్, న్యాయసలహదారులు సుజాత, న్యాయవాది శ్రీనివాస్, మిషన్ శక్తి, కో-ఆర్డినేటర్ సంతోషి, అంగ్వాడీ పర్యవేక్షకురాలు శివకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీప్లా పాల్గొన్నారు.

## రాజగోపాల్పేట ఎస్ఐగా ఎం.డి ఆసిఫ్

**నంగునూర్, జూలై 22, ప్రభాతవార్త :** రాజగోపాల్పేట ఎస్ఐగా ఎండి అసిఫ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అయన కరీంనగర్ కమిషనరేట్ నుంచి బదిలీపై రాజగోపాల్పేటకు వచ్చారు. కాగా ఇక్కడ పని చేసిన భాస్కర్రెడ్డి కరీంనగర్ కమిషనరేట్కు బదిలీపై వెళ్లారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి

**-న్యాయమూర్తి రమేష్**

**జహీరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** విద్యార్థులు చట్టాలపై అవగాహన పొంది న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రమేష్ అన్నారు. సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా శిశు సంక్షేమ శాఖ, మహిళాసాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మిషన్ శక్తి 100 రోజుల ప్రత్యేక సంయుక్త అవగాహన కార్యక్రమాన్ని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, తపస్య జూనియర్ కళాశాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదర్భంగా న్యాయమూర్తి రమేష్ మాట్లాడుతూ లింగ నిష్పత్తి సమానత్వం, భవిష్యత్తు ప్రణాళిక, హెల్ప్లైన్ నంబర్ తదితర అంశాలపై అవగాహన కల్పించామన్నారు. సమాజంలో స్త్రీ ప్రాధాన్యత, స్త్రీల అభ్యున్నతి, యువత జీవన నైపుణ్యాలు, విద్య, ఉద్యోగం, సైబర్ క్రైమ్, సోషల్ మీడియా దుర్విని యోగం, మాదక ద్రవ్యాల నిర్మూల లాంటి అంశాలను వివరించారు. కార్యక్రమంలో సిడిపిఓ సునిత బాయి, మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, కళాశాల ప్రిన్సిపాల్ సుమలత, విశాల, అశ్విని పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ జడ్జి రమేష్

# పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా నిర్వహించండి

◆ విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవు ◆ సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**

గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమా అగర్వాల్తో కలసి డివిజన్ పంచాయతీ అధికారులు, ఎంపివోలతో సయావేశం నిర్వహించి గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పారిశుధ్య కార్యక్రమాలలో నిర్లక్ష్యం వహించవద్దన్నారు. డయోరియాలాంటి వ్యాధులు ప్రబలకుండా తాగునీటిని క్లోరినేషన్ చేయించాలని, డెంగ్యూ వ్యాధిని నిరోధించేందుకు దోమలు పెరగకుండా ప్రతీ వారానికి రెండుసార్లు ఫాగింగ్ చేయించాలన్నారు. నిల్వ ఉండే నీటిలో ఆయిల్ బాల్స్ వేయించాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు గ్రామంలోని ప్రతీ ఇల్లు తిరుగుతూ శానిటేషన్ కార్యక్రమాలు పరిశీలించాలన్నారు. మండల స్థాయి అధికారులు వారంలో కనీసం రెండుసార్లు అన్ని గ్రామాలు పర్యటించి పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతీ మండలంలో ప్రజా పాలన సేవా కేంద్రాలను ప్రజలు ఉపయోగించుకునేలా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ



మాట్లాడుతున్న కలెక్టర్ మను చౌదరి

కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకిరెడ్డి, డివిజినల్ పంచాయతీ అధికారి మల్లిఖార్జున్, లతా, వెంకటేష్ పాల్గొన్నారు.

**ట్రాన్స్జెండర్ల జీవనోపాధికి అధిక ప్రాధాన్యత**

ట్రాన్స్జెండర్ల ఉపాధి కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన మహిళా, శిశు సంక్షేమ, అభివృద్ధి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్లకు ఉపాధి నైపుణ్యంపై శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పవర్ స్విచ్ ఏకో సంస్థ ప్రతినిధి అక్ష్ నైపుణ్యంపై శిక్షణ ఇచ్చారు.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కలెక్టర్ సమాజంలో ఎవరూ వివక్షకు గురి కాకుండా తమకాళ్లపై తామే నిలబడేందకు ప్రభుత్వం ట్రాన్స్జెండర్లకు అండగా ఉంటుందన్నారు. జిల్లాలో 100 మందికి పైగా ట్రాన్స్జెండర్లు ఉన్నారని వారికి ఇష్టమైన రంగంలో ఉపాధి కల్పించేందకు యూనిట్లు నిర్ణయించుకుంటే వారికి ఆయూనిట్లు అందజేస్తామన్నారు. ఇతర రంగాలలో ఉపాధి కావాలన్నా డిఆర్డిఏ ద్వార ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తామన్నారు.అంతే కాకుండా వారికి ఇండ్లు లేనందున ఇడ్ల స్థలాలు అందిచేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారదతో పాటు తదితరులు పాల్గొన్నారు.



చిన్నశంకరంపేటలోని ఓ విధిలో వీది కుక్కలు

## వీధి శునకాలతో తప్పని తిప్పలు

**చిన్నశంకరంపేట,జూలై 22,ప్రభాతవార్త:** వీది కుక్కల బెడదతో ఇప్పుడు ప్రజలు తిప్పలు పడుతున్నారు. చిన్నశంకరంపేట పట్టణ కేంద్రంలోని పుర వీధుల్లో కుక్కలు స్వైర విహరం చేస్తున్నాయి. ప్రధానంగా చికెన్ సెంటర్ దుకాణాల సముదాయం ముందు గుంపులు,గుంపులుగా చెరి రోడ్డుపై వెళ్తున్న వారిపై దాడులకు పాల్పడుతున్నాయి. పాఠశాలలకు పిల్లలను పంపించాలంటే బయంగా ఉందని, కుక్కలు ఎక్కడ దాడిచేస్తాయో అని బయపడుతూ పిల్లలను బడికి పంపాల్సి వస్తుందని తల్లింద్రులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి కుక్కల బెడద నుండి పట్టణ వాసులను కాపాడాలని కోరుతున్నారు.

## బిసి కులగణన చేపట్టాలి : బిజెపి

**చిన్నశంకరంపేట, జూలై 22, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని బిజెపి మండలాధ్యక్షుడు పోగుల రాజు డిమాండ్ చేశారు. బీసీ డిక్లరేషన్ తక్షణమే అమలు చేయాలనే డిమాండ్తో సోమవారం చిన్నశంకరంపేటలో బిజెపి ఒబిసి మోర్చా మండలాధ్యక్షుడు మూర్తి శంకర్ ఆధ్వర్యంలో తహసీల్దార్ మన్నన్కు వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీ కులగణనతో పాటు, బీసీ డిక్లరేషన్కు కట్టుబడిఉండాలన్నారు. పెండింగ్లోఉన్న ఉపకార వేతనాలను విడుదల చేయాలన్నారు. ప్రతి మండలంలో గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దశరథం, మహేష్,శ్రీనివాస్ పాల్గొన్నారు.



తహసీల్దార్ మన్నన్కు వినతి పత్రం అందిస్తున్న బిజెపి నాయకులు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిఐ శ్రీనివాస్

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : సిఐ

**అక్కన్నపేట, జూలై 22, ప్రభాతవార్త :** విద్యార్థులు చట్టాలతో పాటు సైబర్ క్రైం గురించి అవగాహన కలిగి ఉండాలని హుస్నాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కోంద్ర శ్రీనివాస్ అన్నారు.సోమవారం అక్కన్నపేట మండలం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు, బాలికలకు, మహిళల రక్షణకు ఉన్న చట్టాలతో పాటు సైబర్ క్రైం గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాలు, ఈవి టీజింగ్,గుడ్ టచ్ బ్యాడ్ టచ్,సామాజిక మాధ్యమాలు, సైబర్ సెక్యూరిటీ,డయల్ 100 ప్రాముఖ్యత మైనర్ డ్రైవింగ్,సమాజ రుగ్మతలు, నేరాలు, సెల్ఫ్ కాన్ఫిడెన్స్,సెల్ఫ్ డిఫెన్,మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలు, ఆన్లైన్ మోసాలు, జరిగే నేరాలు అందులో పడకుండా తీసుకోవాల్సిన బాధ్యతలు, భరోసా సెంటర్లు,ఫోక్సో చట్టం,షీటీమ్ దాని ప్రాముఖ్యత,మానవ అక్రమ రవాణా,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ లాంటి విషయాలను విద్యార్థులకు వివరించారు.బాలికలు, మహిళలను రోడ్లపై వెళ్లేటప్పుడు అపహేళనగా మాట్లాడినా, ఉద్దేశపూర్వరంగా వెంటపడ్డా వెంటనే 100కు లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434,మహిళా పోలీస్ స్టేషన్ నంబర్ 8712667435 నంబర్లకు సమాచారం అందించాలన్నారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు,ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సరిత,అధ్యాపకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపాలి

**చిన్నశంకరంపేట,జూలై 22,ప్రభాతవార్త:** చిన్నతనంలోనే చిన్నారులకు విద్యకు ఆసక్తి కలిగించేందుకు వారిని అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని అంగన్వాడీ పర్యవేక్షకురాలు శివకుమారి తెలిపారు. సోమవారం చిన్నశంకరంపేట పట్టణంలోని అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట-అంగన్వాడీ బడిబాటలో భాగంగా 30 నెలలు నిండిన పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఆమె మాట్లాడుతూ తల్లితండ్రులు తమ చిన్నారులు ప్రతి రోజూ అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు సమతుల్య, నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం నాగమణి, మాలతి, నాగరాణి, జ్యోతి, రాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి

**సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి**

**గజ్వేల్, జూలై 22 (ప్రభాతవార్త):**

తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి పిలుపునిచ్చారు. సోమవారం జగదేవ్పూర్ మండలంలోని నిర్మల్నగర్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, అలిరాజపేటలోని ప్రాథమిక పాఠశాల, జగదేవ్పూర్ మండలకేంద్రంలో కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల, గజ్వేల్ మండలంలోని అక్కారంలో ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. 2015 నుండి నిరనమల్నగర్ ప్రాథమిక పాఠశాల, అలిరాజపేట ప్రాథమికపాఠశాలలో పిల్లలు రాకపోవడంతో మూత పడింది. ఈ విద్యాసంవత్సరంలో గ్రామాల్లో ప్రజలను ప్రోత్సహించి పాఠశాలల్లో పిల్లలు చేరేలా తల్లిదండ్రులను ఒప్పించిన విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. పాఠశాలలో రెగ్యులర్టీచర్ లేరని, మరుగుదొడ్లు, తాగునీటి వసతి కల్పించాలని, పాఠశాలలోకి కుక్కలు రాకుండా పెద్ద గేట్ ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్కు విన్నవించారు. సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకే పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నానని, అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన పాఠశాలల్లో మొక్కలు నాటారు. కెజిబివి పాఠశాల తరగతి గదిలో విద్యార్థులకు గణితంలో గుణితాలకు సంబంధించి సబ్జెక్ట్ను బోధించారు. ఏదైనా సబ్జెక్ట్ నేర్చుకోవాలి అనుకుంటే దానిపై పూర్తి అవగాహన కలిగి ఉండి షార్ట్ కట్ మెథడ్లో సమస్యలు పరిష్కరించేలా ఆలోచించాలని, తెలుగు,హిందీ, ఇంగ్లీష్ రెగ్యులర్గా మాట్లాడితేనే సబ్జెక్టుపై అవగాహన కలుగుతుందన్నారు. అక్కారం ప్రాథమిక పాఠశాలలో తరగతి గదిలో విద్యార్థులతో బోర్డుపై గణిత సమస్యలు పరిష్కరించినందుకు చప్పట్లు కొట్టి అభినందించారు. పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అలాగే విద్యార్థులు భోజనంలో కూరను కలుపుకొని తినేలా తెలపాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఏదో మొక్కుబడిగా భోజనం పెడుతున్నాం, వారు తింటున్నారు అని కాకుండా రుచికరమైనదిగా తయారుచేసి పిల్లలు తప్పకుండా పూర్తిగా తినేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు తెలిపారు.

పాఠశాలలో పిల్లలకు నల్లా సమస్యఉందని గమనించి ఇంజనీరింగ్ ఏజెన్సీ బ్యాటరీ ఆఫ్ ట్యాప్ కనెక్షన్ నిర్మించేందుకు ప్రతి పాదన సిద్ధం చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించేందుకు ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని, అలాగే పాఠశాలలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసి ప్రతి ఒక్క సౌకర్యం అందించేవిధంగా తయారు చేస్తున్నామన్నారు. ఆయన వెంట స్థానిక ఆర్డీఓ బన్సిలాల్, జిల్లా విద్యాధికారి శ్రీనివాస్రెడ్డి, సెక్టోరియల్ అధికారి రామస్వామి, ఎంపిడిఓ యాదగిరి, విద్యాశాఖ, రెవెన్యూ శాఖ అధికారులు ఉన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న జిల్లా కలెక్టర్ మనుచౌదరి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

## పట్టాభూములు లాక్కుంటే ఆత్మహత్యలే శరణ్యం

**న్యాయం కోసం వెళితే....మాపైనే అక్రమ కేసులు...?**

**పురుగుల మందు డబ్బాలతో అన్నదాతల ధర్నా**

**రామాయంపేట, జూలై 22, ప్రభాతవార్త :** 25 ఏళ్లుగా భూములను సాగు చేసుకుంటున్నామని, మా పట్టా భూమిని బలవంతంగా లాక్కుంటే మాకు ఆత్మహత్యలే శరణ్యమని రామాయంపేటకు చెందిన పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం రామాయంపేట పట్టణానికి చెందిన అన్నమైన మల్లయ్య, రాజయ్యతోపాటు వారి కుటుంబ సభ్యులు 15 మంది వారి పంట పొలం వద్ద పురుగుమందు డబ్బాతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ముందు పురుగుమందు డబ్బాలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాయంపేట పట్టణానికి చెందిన శీలం వెంకటరెడ్డి, శీలం బాల్రెడ్డి అనే వ్యక్తులు మా పొలంలోకి రావడానికి దౌర్జన్యం చేస్తున్నారని తెలిపారు. ఈ భూమికి దగ్గరలో ఉన్న తమ ఇతర సొంత భూమిలో నుండి పైపులైన్లు వేసుకొని 25 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నామన్నారు. ఈ విషయంలో పోలీసులు తమపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతామని బెదిరించి, భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు. 25 ఏళ్లుగా రిజిస్ట్రేషన్ పత్రాలతో పాటు పట్టా కలిగిన తమను కాదని, ఎలాంటి పత్రాలు లేనివారికి పోలీసులు మద్దతు తెలుపుతున్నారని వారు ఆరోపించారు. తమకు పట్టా కలిగిఉండి సాగు చేసుకుంటున్న భూమిని లాక్కోవడానికి ప్రయత్నిస్తే పురుగుల మందు తాగి మూకుమ్మడిగా ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు.

**ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశాం : ఎస్ఐ రంజిత్**

తమ భూమిలో అక్రమంగా చొరబడ్డారని వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ రంజిత్ తెలిపారు. ఏదైనా ఉంటే కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి : ఎవో

**నాగల్గిద్ద, జూలై 22, ప్రభాతవార్త:** రైతు బీమాకు అర్హులైన రైతులు (18-59 వయసు) దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వెంకటేశం సూచించారు. 28 జూన్ 2024వరకు భూములు రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు గతంలో రైతు భీమా కొరకు ధరఖాస్తు చేసుకోని రైతులు తమ క్లస్టర్ ఏఈఓకు ధరఖాస్తు పత్రాలను అందచేయాలన్నారు. రైతులు తమ ధరఖాస్తులను ఆగస్టు 5వ తేదీలోగా అందచేయాలన్నారు. ధరఖాస్తు పత్రం, భూమి పట్టా పాసుపుస్తకం జికార్సు, రైతు, నామిని ఆధార్కార్డు జిరాక్సులు, ఫోన్ నంబర్తో క్లస్టర్ పరిధిలోని ఏఈఓకు ధరఖాస్తు చేసుకోవాలని ఏఓ వెంకటేశం రైతులకు సూచించారు.

## టిఆర్టిఎఫ్ మండల అధ్యక్షుడిగా నాగేందర్

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 22, ప్రభాతవార్త :** టీఆర్ టిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులను మెదక్ జిల్లా అధ్యక్షులు మెంగర్తి ప్రణీద్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం దామర చెరువు ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటైన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అధ్యక్షులుగా వి.నాగేందర్, ప్రధాన కార్యదర్శిగా పి.నరసింహా రావు ఏకగ్రీవంగా ఎన్నియ్యారు. ఈ సందర్భంగా ప్రణీద్కుమార్ మాటా ్లడుతూ గత ప్రమోషన్లు, బదిలీలు ఏర్పడిన ఖాళీలు నింపడానికి ఎన్నికలు జరిగినట్లు తెలిపారు. టీఆర్టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐరేని రవీందర్గౌడ్ మాట్లాడుతూ ఇంతకుముందుకన్నా మిన్నగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో టీఆర్టిఎఫ్ నిజాంపేట మండల అధ్యక్షులు నవీన్రత్నాకర్, జిల్లా బాధ్యులు దేశపతి మోహన్ శర్మ, గొడిసెల ప్రభాకర్, ఎం. రమేష్ కుమార్, వెంకట్రెడ్డి, శ్రీధర్రావు, మద్ది శేఖర్, కె. హరిప్రసాద్, అయిత సంతోష్ పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు నాగేందర్, ప్రధానకార్యదర్శి నర్సింహారావు

## మాజీ సర్పంచి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

*నర్సాపూర్ రూరల్, జూలై 22,ప్రభాతవార్త:*

నర్సాపూర్ మండలం తుల్జారాం పేట తాజా మాజీ సర్పంచి సతీమణి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే సునితా లక్ష్మా రెడ్డి సోమవారం బాదిత కుటుంబాన్ని పరామర్శించి, అంత్యక్రియల్లో పాల్గొన్నారు. వారి కుటుంబానికి ప్రగాడ సానూభూతి తెలిపారు. ఆమె వెంట బల్దియా ఉపాధ్యక్షులు నయిం ఉద్దీన్, బిఆర్ఎస్ శ్రేణులు బాబ్యా నాయక్, లఖావత్ రమేష్ నాయక్, ఉమ్మా నాయక్, గౌరెడ్డి, శ్రీనివాస్రెడ్డి, షేక్ హుస్సైన్, కర్నాకర్, అశోక్గౌడ్, రూప్సింగ్, పుణ్యా నాయక్, జగన్ నాయక్, హరి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ బిల్లులు ఇప్పించండి

**-ఎంపిడిఓకు తాజా మాజీ సర్పంచ్ల వినతి**

**ఝరాసంగం, జూలై 22, ప్రభాతవార్త:**

గ్రామాభివృద్దే లక్ష్యంగా పెట్టుకుని గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు అందక అవస్థలు పడుతున్నామని తాజా మాజీ సర్పంచ్లు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని ఆయా గ్రామ పంచాయితీల తాజా మాజీ సర్పంచ్లు ఎంపిడిఓకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్లు మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టిన అభి వృద్ధిపనులు సంబంధించి యంబి రికార్డులు, చెక్ మెజర్మెంట్ చేయిం చామని, అయినా తమకు రావాల్సిన బిల్లులు అందించకుండా ఇబ్బంది లకు గురిచేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. రావాల్సిన బిల్లులు అందించి తమను ఆదుకోవాలి తాజా మాజీ సర్పంచ్లు వినతి చేశారు.



ఎంపిడిఓకు వినతి పత్రం అందచేస్తున్న తాజీ మాజీ సర్పంచ్లు

# సరదా ఫీట్లు, తెస్తున్న పాట్లు

## -బైక్ స్టంట్లతో ఆరాటం., ప్రాణాలతో చెలగాటం

**హైదరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** అర్ధరాత్రి సమయాల్లో హైదరాబాద్ యువత కొత్త కొత్త ఫీట్లు చేస్తూ ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారు. ఒకానొక సందర్భంలో బెట్ ఫైట్లు, స్ట్రీట్ ఫైట్లకు ఎడబడిన యువత పోలీసుల కట్టడి వల్ల బైక్‌లపై సాహసాలు చేస్తూ, ర్యాష్ డ్రైవింగులతో రేసింగులకు పాల్పడుతూ ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఖాళీగా ఉన్న రోడ్లపై సరదాగా రౌండు వేద్దామని మితిమీరిన వేగంతో బైక్‌లు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. రకరకాల బైక్ స్టంట్లను వీడియోలు తీసి సోషల్ మీడియాలో రీల్స్‌గా అప్లోడ్ చేస్తూ తమ చేష్టలకు అడ్డూ అదుపూ లేకుండా చెలరేగుతున్నారు. హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడమే కాకుండా మద్యం తాగి వాహనాలు నడపడంపై పోలీసులు తనిఖీలు ముమ్మరం చేసినప్పటికీ కొందరు ఆకతాయిలు రాత్రి పగలు తెడా లేకుండా బైక్ విన్యాసాలు చేస్తూ రోడ్డుపై వెళ్తున్న ఇతర వాహనదారులను అదుపు తప్పేలా చేసి భయాందోళనలకు గురి చేస్తున్నారు. ముఖ్యంగా వారాంతరాల్లో లాంగ్ డ్రైవ్‌లు, నైట్ రైడ్‌లు ఎక్కువైనట్లు ట్రాఫిక్ నిపుణుల సమాచారం. తాజాగా బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడి తెలంగాణపై తీవ్ర ప్రభావం చూపించిన నేపథ్యంలో రోడ్లపై వర్షంలో బైక్ స్టంట్లు చేస్తూ నగరానికి చెందిన కొందరు యువకులు ప్రాణాలమీదకి తెచ్చుకున్నారు.

**ఆగని బైక్ సాహసాలు:**

రేసింగ్ పేరుతో అతివేగంగా ర్యాష్ డ్రైవింగ్ చేయడం వల్ల, రాంగ్ సైడ్ డ్రైవింగ్, రెడ్ సిగ్నల్ జంపింగ్ తదితర చర్యల వల్ల పదుల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని మినిస్ట్రీ ఆఫ్ ట్రాన్స్‌పోర్ట్ వెల్లడించింది. గతేడాది 2023లో 2,312 రోడ్డు ప్రమాదాలు జరుగగా, వంద కంటే ఎక్కువ మరణాలు నమోదయ్యాయని తెలిపింది. ఈ సంఖ్య 2024 సంవత్సరానికి గానూ పెరిగే అవకాశం ఉందని ట్రాన్స్‌పోర్ట్ అధికారులు హెచ్చరిస్తున్నారు. అర్ధరాత్రుళ్ళు బైక్ స్టంట్లు చేయడంపై, జనసందోహం ఉన్న జంక్షన్లలో బైక్‌లపై సాహసాలు చేయడంపై ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు సామాజిక వేదికలపై పోలీసు యంత్రాంగం అధికారిక ఖాతాలు లింక్ చేసి మరీ స్పందిస్తున్నారు. ఇటీవలె రాయదుర్గం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఉండగానే, వాహనాల రాకపోకల మధ్య బైకులపై కొందరు ఆకతాయిలు ముందు టైరు పైకి లేపి బైక్‌ను దూకిస్తూ, ఒక సర్కిల్‌లో స్కిడ్ చేయిస్తూ నానా హంగామా చేశారు. ఆ దృశ్యాలు సిసి కెమేరాలతో పాటు పలువురు చారవాణులతో తీసిన వీడియోల్లో కూడా బంధింపబడడంతో నెట్టింట దుమారం రేపాయి. తాజాగా వర్షంలో బైక్ స్టంట్లు చేయాలనే ఆలోచన చేసినందువల్ల నగర యువకుల పాలిట వాయుగుండం పొంచి ఉన్న ప్రమాదంలా మారింది. శనివారం రోజంతా వర్షం పడుతూనే ఉన్న సమయంలో హైదరాబాద్ శివార్లలోని హయత్‌నగర్ ప్రాంతంలో నలుగురు యువకులు బైక్ స్టంట్లు చేయగా ద్విచక్ర వాహనం పట్టుతప్పడం వల్ల ప్రమాదం సంభవించింది. హైదరాబాద్ నుండి విజయవాడ హైవేపై జన సంచారం ఉన్న రోడ్డు మీదు బైక్ ముందు టైరుని పైకి లేపి దూకిస్తుండగా, రోడ్డు తడిసి ఉండడం వల్ల బైక్‌ను రైడర్ నియంత్రించలేకపోయాడు. అదుపుతప్పిన బైక్ స్కిడ్ అయి కింద పడి ఈడ్చుకుంటూ కొంత దూరం లాక్కుపోయింది. ఈ ప్రమాదం పూర్తిగా బాధిత యువకుల నిర్లక్ష్యం వల్లే జరిగినట్టు హయత్ నగర్ పోలీసులు తెలిపారు. ఇటువంటి ప్రమాదాలను ఉదాహరిస్తూ బైక్ స్టంట్లకు దూరంగా ఉండమని పోలీసులు హెచ్చరించారు. బంజారాహిల్స్, మెహిదీ పట్నం, హైటెక్ సిటీ, ఐకియా, గచ్చిబౌలి, రాయదుర్గం, కేబుల్ బ్రిడ్జి పరిసర ప్రాంతాల్లో ఉన్న విశాలమైన రోడ్లు అర్ధరాత్రి సమయాల్లో ఖాళీగా ఉండడం వల్ల, అక్కడ బైక్ స్టంట్లు విరివిగా చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా వారాంతరాల్లోని పలు సందర్భాల్లో రాయదుర్గం ఐటీ కారిడార్ ప్రాంతంలో భారీగా బైక్ రేసింగులు జరగడంతో ట్రాఫిక్ అధికారులు అప్రమత్తమయ్యారు.

**ఎక్కడికక్కడ నిర్మూలిస్తున్నా, దూసుకుపోతున్నారు:**

నగరంలోని రాత్రివేళ జరిగే బైక్ రేసింగుల్లోనూ, ఫీట్లలోనూ ఎక్కువగా 500సిసి, 800 సిసి, 1000 సిసి వంటి పికప్ ఎక్కువున్న బైకులనే వాడతారని, ఈ క్రమంలో తాము దొరక్కుండా ఉండేందుకు చాలా వరకూ నెంబర్ ప్లేట్లను ఉపయోగించరని నగర ట్రాఫిక్ అధికారులు చెబుతున్నారు. రాయదుర్గం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సి.హెచ్ వెంకన్న మాట్లాడుతూ... పట్టుబడిన నిందితుల తల్లిదండ్రులను పిలిపించి వారి ముందే బైక్ సాహసాల వల్ల కలిగే తీవ్ర పరిణామాలైన ట్రాఫిక్ ప్రమాదాలపై, పడే శిక్షలపై పోలీసు బృందాలు ప్రత్యేక కౌన్సిలింగ్ ఇచ్చారు. నెలలో ప్రతి శుక్ర, శనివారాల్లో రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు ప్రత్యేక ట్రాఫిక్ పోలీసు బృందాల ఆధ్వర్యంలో అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు.

## పేదలకు వరం సీఎం సహాయనిధి : ప్రకాశ్ గౌడ్



బండ్లగూడ కార్పోరేషన్‌లో అర్హులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

**నార్సింగి, జూలై 22 ప్రభాతవార్త :** సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరంగా మారిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం బండ్లగూడ జాగీర్ పరిధిలోని హిమాయత్ సాగర్‌కు చెందిన బాలు నాయక్‌కు రూ.25,వేలు, పీరంచెరువుకు చెందిన నజీర్‌కు రూ.54.వేలు, ఇందిరమ్మ కాలనీకి చెందిన బాలమణికి రూ.25.వేల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి అహర్నిషలు కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా పెద్ద రోగాలు వచ్చి కార్పోరేట్ వైద్యంకు వెళ్లిన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చాలా ఉపయుక్తంగా మారిందన్నారు. ఈ సిఎం నిధి వలన చాలా మంది పేదలు సకాలంలో వైద్యంను పొంది ప్రాణాలతో బటయ పడుతున్నారన్నారు. పేదల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేష్‌గౌడ్, రాజు, రజాక్, సాధిక్, శ్రీనాథ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్‌కు స్థలం కేటాయించాలని వినతి

**నార్సింగి, జూలై 22 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని 20.వ,వార్డులో కమ్యూనిటీ హాల్ కోసం స్థలాన్ని కేటాయించాలని కోరుతూ కార్పోరేటర్ సాగర్‌గౌడ్ గండిపేట్ తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా సాగర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరికి ఉపయోగపడేలా అన్ని వసతులతో కూడిన కమ్యూనిటీ హాల్‌ను నిర్మించేందుకు బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కౌన్సిల్‌లో తీర్మాణం చేసి, నిధులు మంజూరు చేశామని తెలిపారు. ఈ తీర్మాణం కాపీని గతంలోనే మున్సిపల్ కమీషనర్ తహసీల్దార్ కార్యాలయంకు పంపించారని, ఇది జరిగి నెలలు గడిచినా స్థలం కేటాయించలేదన్నారు. స్థలాన్ని కేటాయించాలని కోరుతూ మరోమారు తహసీల్దార్‌ను వినతిపత్రం ఇచ్చి కోరామని తెలిపారు. కమ్యూనిటీ హాల్ నిర్మితమయితే స్థానికులకు శుభకార్యాలు చేసుకునేందుకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ భూమి కూడా ఈ వార్డులో అందుబాటులో ఉందని, దాన్ని ఓ సారి పరిశీలించి కేటాయించాలని తహసీల్దార్‌ను కోరామని, ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారని కార్పోరేటర్ సాగర్‌గౌడ్ తెలిపారు.

## ముగిసిన హైదరాబాద్ సూపర్ లీగ్ ఫుట్‌బాల్ టోర్నీ

### -విజేతగా నిలిచిన వారియర్స్ ఎఫ్‌సి జట్టు



విజేతగా నిలిచిన వారియర్స్ ఎఫ్‌సి జట్టు

**హైదరాబాద్, జూలై 22,ప్రభాతవార్త:**

శ్రీనిధి డెక్కన్ ఎఫ్‌సి ఆధ్వర్యంలోని హైదరాబాద్ సూపర్‌లీగ్ సబ్ జూనియర్ సీజన్2 ఉత్తేజకరమైన వాతావరణంలో ముగించింది. లియో11 వేదికగా జూన్ 9నుంచి జరిగిన ఈటోర్నిలో ఎనిమిది జట్లు పాల్గొన్ని ఉత్కంఠబరితమైన పోటీని కొనసాగించాయి. ఫైనల్ మ్యాచ్‌లో మమ్మాద్ అమన్ అలం ఆధ్వర్యంలోని వారియర్స్ ఎఫ్‌సి ఉత్తమ ప్రదర్శనతో 1-0 గెలుపొంది టోర్ని విజేతగా నిలిచింది. ఎఫ్‌సి క్రీడాకారుడు కషీఫ్ చేసిన నిర్ణాయాత్మక గోల్ మ్యాచ్‌కే హైలెట్‌గా నిలిచింది. హైదరాబాద్ లిటిల్ స్టార్స్ సాకర్ అకాడమీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈలీగ్ ఉత్కంఠ భరితమైన వినోదాన్ని అందించడమే కాకుండా ఫుట్‌బాల్‌లో యువత ఆసక్తి -అభివృద్ధిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్ సూపర్‌లీఆగ్ వ్యవస్థాపకుడు మొహమ్మద్ ఫైజ్‌ఖాన్ ఆధ్వర్యంలోని లీగ్‌కు ప్రోత్సాహకరమైన మద్దతు లభించింది. అలాగే శ్రీనిధి డెక్కన్, డెక్లాథాన్, ఇండియా ఖేలోఫుట్‌బాల్‌కు చెందిన ప్రముఖల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. ఈనేపథ్యంలో ఫుట్‌బాల్ కమ్యూనిటీలో హైదరాబాద్ సూపర్‌లీగ్ ప్రాముఖ్యత మరింత పెరిగిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్‌పై చర్యలు తీసుకోవాలి

### -డిఎస్‌డి జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్

**చిక్కడపల్లి, జూలై 22 ప్రభాతవార్త:** వికలాంగులను కించపరిచే విధంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టిన ఐఏఎస్ అధికారి స్మిత సభర్వాల్‌పై చర్యలు తీసుకోవాలని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్(డిఎస్‌డి) జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్, కోకన్వీనర్ కాటమోని వెంకటేశ్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఒక బాధ్యతయుతమైన పదవిలో ఉన్న ఐఏఎస్ అధికారి స్మిత సభర్వాల్ వికలాంగులను కించపరిచే విధంగా పెట్టిన పోస్టులు 2016 ఆర్‌పిడబ్ల్యుడి చట్టంలో పేర్కొన్న సమానత్వం, వికలాంగుల పట్ల వివక్షతకు పూర్తి భిన్నమైందని, వికలాంగులను కించపరిచే విధంగా పోస్టు చేసిన అధికారిపై ఆర్‌పిడబ్ల్యుడి చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోకపోతే పెద్దఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ఇంటర్ గ్రూప్ కాంపిటీషన్స్‌లో ఓవరాల్ ఛాంపియన్‌గా హైదరాబాద్ గ్రూప్ 'తల్ సేనా క్యాంప్'

**చిక్కడపల్లి, జూలై 22 ప్రభాతవార్త:**

ఎన్‌సిసి తెలంగాణ బెటాలియన్ నుంచి పదిహేను మంది కెడెట్లు ఇంటర్ గ్రూప్ కాంపిటీషన్స్‌లో హైదరాబాద్ గ్రూప్ 'తల్ సేనా క్యాంప్' ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకుంది. ఈ సందర్భంగా సోమవారం పోటీలలో పాల్గొని విజయవంతంగా తిరిగి వచ్చిన ఎన్‌సిసి కెడెట్లను సికింద్రాబాద్ ఎన్‌సిసి బెటాలియన్ క్యాంప్‌లో ఘనంగా సత్కరించారు. తెలంగాణ బెటాలియన్‌లో బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాల ఇంటర్ విద్యార్థి బి.వంశీ సాగర్ హైరాబాద్ జట్టు గెలవడానికి తనవంతు పాత్ర పోషించిన సందర్భంగా కళాశాల ఆవరణలో ఘనంగా సత్కరించారు. తల్‌సేనా క్యాంప్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ప్రసూనాన్ధ్ నేతృత్వంలో ఓవరాల్ ఛాంపియన్‌గా నిలువడం సాధ్యమైందని కళాశాల ఎన్‌సిసి విభాగం అధికారి ఎం.కిరణ్‌కుమార్, ఆర్మీ సిబ్బంది అభినందించారు. ఈ పోటీలలో పలువురు ఎన్‌సిసి కెడెట్లు వ్యక్తిగతంగా బంగారు పతకాలను గెలుపొందారు. సత్కారం పొందిన వారిలో ఎన్‌సిసి కెడెట్లు తిరుచునాపల్లిలో జె.మనోజ్ కుమార్(ఫైరింగ్ కాంంటిసన్), అనంతపురంలో బి.వంశీ సాగర్, సి.భార్గవి(తల్‌సైనిక్ క్యాంప్) లను జ్ఞాపికలను బహుకరించి సత్కరించారు.

## అడ్డంగా బుక్కై పేకాట రాయుళ్లు..

**కొంపల్లి, జూలై 22, ప్రభాతవార్త :** నిజాంపేట్ హెచ్.పీ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ఓ రియల్ ఎస్టేట్ ఆఫీసులో కొంత మంది వ్యక్తులు ఆదివారం రాత్రి 9గంటల సమయంలో బెట్టింగ్ పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారంతో సబ్ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ, కానిస్టేబుల్స్ వీరారెడ్డి, అశోక్ సంఘటన స్థలాన్ని చేరు కొని వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. కోటపాటి రమేష్ (52), రవి శ్రీనివాసరావు (52), శబ్బాని కిషోర్ (36), కె.దుర్గా రాజశేఖర్ (40), కె.ధర్మ (52), ఎస్.కిరణ్ (30), వసంత విజయ భాస్కర్ (30)గా గర్తించి వీరి వద్ద నుండి 7 మొబైల్ ఫోన్లు, రెండు సెట్లు ప్లేయింగ్ కార్డ్స్ అలాగే నదగు రూ.12320 స్వాధీనం చేసుకొని వారిని అక్కడ నుంచి బాచుపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ముందు హాజర్ పరిచారు. ఏడుగురిని విచారించగా ఈజీ మనీ కోసమే వాళ్లు బెట్టింగ్ గేమ్‌లు ఆడుతున్నట్టు అంగీకరించడంతో నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్‌హెచ్‌ఓ ఉపేందర్ రావు తెలిపారు.

## మూసీలో పేరుకుపోతున్న చెత్తను తొలగించాలి

### - ఉస్మాన్ బిన్ మహ్మద్ అల్‌హజ్రీ

**మెహిదీపట్నం, జూలై 22, ప్రభాతవార్త :** మూసీలో పేరుకపోతున్న చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తూ దోమల బెడద లేకుండా చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజక వర్గ ఇంచార్జ్ ఉస్మాన్ బిన్ మహ్మద్ అల్ హజ్రీ అన్నారు. సోమవారం జియాగూడ పూరానాపూల్ మూసీ పరివాహక ప్రాంతంలో జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఉస్మాన్‌బిన్ మాట్లాడుతూ మూసీని డంపింగ్ యార్డుగా మార్చడంతో అనేక సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. బస్తీలు, కాలనీలలోని వేస్ట్ మెటల్ తీసుకువచ్చి మూసీలో పడవేయడంతో మూసీ కుచించుకు పోవడంతో పాటు ఆక్రమణలకు గురవుతుందన్నారు. మూసీని కబ్జా చేసే వారిపై జీహెచ్‌ఎంసీ, రెవెన్యూ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మూసీని ఆనుకొని డంపింగ్ యార్డు ఉండడంతో జియాగూడ డివిజన్ దోమల కర్మాగారంగా మారిందన్నారు. డంపింగ్ యార్డు లోని చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలన్నారు. ఆయన వెంట నాయకులు వినోద్ చోగ్లే, దర్శన్, పూయుష్, దుర్గాప్రసాద్, జగన్ గౌడ్, నవీన్, నర్మద, ఆనంద్, మహేష్ కుమార్, వనిత, ప్రవీణ్ చారి, సుజాత, చింటు తదితరులు ఉన్నారు.

## గిగ్, ప్లాట్‌ఫార్మ్ కార్మికులకు సామాజిక భద్రత

### - రాష్ట్ర కార్మిక శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ గంగాధర్



రాష్ట్ర కార్మిక శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ ఇ.గంగాధర్‌లను సత్కరిస్తున్న ఝర్ఖండ్ రాష్ట్ర కార్మిక వనరుల శాఖ మంత్రి సత్యానంద్ భోగ్తా

**చిక్కడపల్లి, జూలై 22 ప్రభాతవార్త:**

దేశంలోనే మొదటిసారిగా లేబర్‌కోడ్‌ల ద్వారా అసంఘటిత రంగంలోని కార్మికులతో పాటు గిగ్, ప్లాట్‌ఫార్మ్ కార్మికులకు సామాజిక భద్రతను అందించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ ఇ.గంగాధర్ అన్నారు. ముఖ్యంగా అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రతా ప్రయోజనాలను కోడ్ అందిస్తుందని అన్నారు. సోమవారం ఆర్టీసిక్రాస రోడ్స్‌లోని కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ఆవరణలో 'ప్రభాతవార్త'తో మాట్లాడారు. ఇటీవల ఝర్ఖండ్ రాష్ట్ర రాజధాని రాంచీలో 'గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ పాలసీ'పై ఝర్ఖండ్ ప్రభుత్వం, అంతర్జాతీయ లేబర్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సమావేశం జరిగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆ సమావేశం వివరాలు వెల్లడించారు. ఝర్ఖండ్ రాష్ట్ర కార్మిక వనరుల శాఖ మంత్రి సత్యానంద్ భోగ్తా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇ.గంగాధర్ మాట్లాడుతూ దేశంలో కార్మిక చట్టాలు 'గిగ్, ప్లాట్‌ఫారమ్ వర్కర్స్'గా నిర్వచించడం ఇదే మొదటిసారి అని, కోడ్ ప్రకారం అసంఘటిత రంగంలోని కార్మికుల కోసం ప్రమాద బీమా కోసం సంక్షేమ పథకాలను రూపొందించే అధికారం కేంద్ర ప్రభుత్వానికే ఉందని, ఇందులో వైకల్యం, జీవితభీమా కవర్ అవుతుందని అన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వ కృషి



చార్మినార్ వద్ద బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాహుల్,చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ముజీబుల్లా షరీఫ్‌లు మిఠాయిలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**చార్మినార్,జూలై 22 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నదని హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సమీర్ ఉల్లా,బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాహుల్‌చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ముజీబుల్లా షరీఫ్‌లు అన్నారు.రైతులకు రెండు లక్షల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం రుణ మాఫీ చేసి నందుకు చార్మినార్ వద్ద కాంగ్రెస్ నాయకులు లోక్ సభ ప్రతి పక్ష నాయకులు రాహుల్ గాంధీ,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంతి భట్టి విక్రమార్క ఫోటోలకు పాలాభిషేకం చేశారు.అనంతరం చార్మినార్ పరిసర ప్రాంతాలలో కాంగ్రెస్ నాయకులు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని తెలిపారు.పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో రైతులకు రుణ మాఫీ కాలేదని,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతుల రెండు లక్షల రూపాయల రుణ మాఫీ ప్రకటించారని వారు తెలియజేశారు.వ్యవసాయ రంగానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పాతబస్తీ కాంగ్రెస్ నాయకులు పురుషోత్తం గుప్తా, మహ్మద్ ఖానీస్,అస్లాం,శ్రీధర్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సర్దార్ పాపన్న మహారాజ్ జయంతికి సెలవు ప్రకటించాలి : డా.రామారావుగౌడ్

**తార్నాక, జూలై 22 ప్రభాతవార్త:** సర్దార్ పాపన్న మహారాజ్ జయంతి రోజు సెలవు ప్రకటించాలని జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షుడు డా.వట్టికూటి రామారావుగౌడ్ రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్‌కాలేజ్ ఎదుట పాపన్న గౌడ్ మహారాజ్ 374 వ జయంతి ఉత్సవాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రామారావు గౌడ్ మాట్లాడుతూ 21 కోటలు నిర్మించి, 30 ఏండ్లు పరిపాలనలో ఏడున్నర నెలలు గోల్కొండను పాలించిన బహుజన చక్రవర్తి పాపన్న మహారాజ్‌కు తగిన ప్రాధాన్యతను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఇవ్వాలని కోరారు. పాపన్న జయంతిని జనగాం జిల్లాను పాపన్న జిల్లాగా ప్రకటించాలని, పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిదంగా పాపన్న కోటలు శిథిలమైపోతున్నందున వీటిని పరిరక్షించాలని పాపన్న చరిత్రను సీబీఎస్‌ఈ సిలబస్‌గా పెట్టాలని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి పాపన్న మహారాజ్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన పాపన్న మహారాజ్ కోసం ప్రభుత్వాలు బడ్జెట్ కెటాయించాలని, ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జైగౌడ్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు చిట్టిబొమ్మ కిషోర్ గౌడ్, గుంద్రాతి నారాయణగౌడ్‌లు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జైగౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునుకాంట్ల శ్రీనివాస్ గౌడ్, జాతీయ అధికార ప్రతినిది, శేషగాని నరేష్ గౌడ్, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు గొదగోని విమలాగౌడ్, మహిళా జాతీయ నాయకురాలు చకన అనురాధ గౌడ్, దంగోళ్ల మురళీగౌడ్, వారాగౌడ్, అంజిగౌడ్, రఘునాద్ గౌడ్, అంకెన్నగారి నాగరాజు గౌడ్, అంకెన గారా శ్రీనివాస్ గౌడ్,వెంకటరమణ గౌడ్, శంకర్ గౌడ్, కొండరాజేష్ గౌడ్, లింగారావు, మధుసూదన్ గౌడ్, బీసు వెంకటేష్ గౌడ్, స్వామీ గౌడ్, సత్యంగౌడ్, చక్రధర్ గౌడ్‌తో పాటు రెండు రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమసమాజ నిర్మాణం కోసం తెలంగాణ తమిళ సంఘం తోడ్పాటు

### -తెలంగాణ తమిళ సంఘం అధ్యక్షుడు ఎంకె.బోస్



కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ తమిళ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంకె.బోస్, ఎస్.రాజ్‌కుమార్, కోశాధికారి శాస్త్రి తదితరులున్నారు.

**చిక్కడపల్లి, జూలై 22 ప్రభాతవార్త:**

సమసమాజ నిర్మాణం చేయడంతో పాటు సామాజికవర్గ బాధ్యతగా తెలంగాణ తమిళ సంఘం ముందుకు సాగుతోందని ఆ సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.కె.బోస్, ఎస్.రాజ్ కుమార్ అన్నారు. సోమవారం రామ్‌నగర్‌లో సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలతో పాటు హైదరాబాద్ నగరంలో గత కొన్ని దశాబ్దాల నుంచి వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న తమిళ ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు తమిళ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే కార్యక్రమాలను తమ సంఘం నిర్వహిస్తోందని అన్నారు. కాగా సంఘం తరఫున రెండు రోజుల పాటు శ్రీశైలం తదితర దేవాలయాలను సంఘం ప్రతినిధుల బృందం సందర్శించారన్నారు. సంఘం కోశాధికారి ఎన్.శాస్త్రి, సహాయ కోశాధికారి కుమారరాజన్, సంయుక్త కార్యదర్శి జగదీషన్, ఉమా గణేష్, శాంతకుమార్, ప్రభు విజయన్, మీనాక్షి సుందరం, అరుణ కుమారరాజన్, కణిశీలం తదితరులు పాల్గొన్నారు.

## కమ్యునికేషన్, సాఫ్ట్, ఎంప్లాయబిలిటీ స్కాల్‌లో నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్, ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్ తదితరులు

**హైదరాబాద్, జూలై 22 ప్రభాతవార్త:**

విద్యార్థినీ,విద్యార్థులు కమ్యునికేషన్, సాఫ్ట్, ఎంప్లాయబిలిటీ స్కాల్ వంటి వివిధ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్ అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో అవంతి డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో 'ప్రవిష్ట-2024' పేరుతో జరిగిన కార్యక్రమానికి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సాంకేతికతను, అర్ధవంతంగా, తెలివిగా ఎప్పటికప్పుడు ఉపయోగించుకోవాలని సూచించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ డాక్టర్ మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలోని అద్వితీయ ప్రతిభను వెలి కితీసే స్ఫూర్తిదాయకమైన కథను వివరించారు. అజా కన్సల్టింగ్ సర్వీసింగ్(ఎల్ఎల్‌పి) ఉపాధ్యక్షురాలు శైలజ అక్కల మట్లాడుతూ విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను కోల్పోకుండా నిరంతరం జ్ఞానాన్ని వృత్తిచేకూర్చుకుని విద్యపై దృష్టిసారించాలన్నారు. రామకృష్ణమఠం నుంచి బ్రహ్మచారి సత్యచైతన్య స్వామీజీ మాట్లాడుతూ ఆధ్యాత్మికంగా మార్గనిర్దేశం చేస్తూ,మానసిక ఉల్లాసంతో, చిరువదనంతో కష్టానికి వెనుదిరుగక, కఠోరదీక్షకు కలిగి ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వీర సోమయ్య స్వాగతోపన్యాసం చేశారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ డి.వెంకటరావు మాట్లాడుతూ విద్యార్థులు వారి సర్వతోముఖాభివృద్ధితో వారిలో అత్యద్భుతమైన మెళకువలను మెరగుపర్చడానికి విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ ప్రియాంక, కళాశాల ఫౌండర్ ప్రెసిడెంట్, ఆంధ్ర ప్రదేశ్ పూర్వ మంత్రి అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దలను గౌరవిస్తూ, గొప్ప మానవ విలువలను పెంపొందించుకోవాలన్నారు. ఉద్యోగార్థులుగా కాక, ఉద్యోగ కల్పకులుగా తయారు కవాలని కోరారు. కళాశాల డైరెక్టర్(హెచ్‌ఆర్) డాక్టర్ జయప్రద తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ అప్పారావు, ప్రొఫెసర్ పి.వీరసోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోశాలను ప్రారంభించిన రాజాసింగ్



గోశాలను ప్రారంభించిన శాసన సభ్యులు టి.రాజాసింగ్

**బేగంబజార్, జూలై 22ప్రభాతవార్త:** గోశాలలను నిర్మించి గోసంరక్షణ కోసం కృషి చేయడంతో పాటు సమాజ సేవాకార్యక్రమల్లో ఆర్యవైశ్యులు, అన్ని వేళ్లలో ముందు వరుసలో ఉన్నారని గోషామహల్ నియోజకవర్గం బిజెపి శాసనసభ్యులు టి.రాజాసింగ్ అన్నారు.హైదరాబాద్ ఆర్యవైశ్య యూత్ అసోసియేషన్ అద్యక్షులు నరేష్‌గుప్త, ప్రధాన కార్యదర్శి నాగార్జున గంధు,కోశాధికారి బాస్కర్ సరాబుల ఆద్వర్యంలో రహీంపురాలోని దత్తాత్రేయ మందిరంలోనూతనంగా ఏర్పాటు చేసిన గోశాలను ఆయన ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ గోసంరక్షణకొరకు పాటు పడటం అభినందనీయమన్నారు.ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మాడిశెట్టి సదానందగుప్త మాట్లాడుతూ హైదరాబాద్ ఆర్యవైశ్య యూత్ అసోసియేషన్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో హైదరాబాద్ వైశ్యయూత్ మాజీ అధ్యక్షులు మాద్యం సుధాకర్‌గుప్త,సంఘ సేవకులు వహనద్ మాణిక్,ప్రాజెక్టుసలహాదారులు సతీష్ దొంతులు,వెంకటేష్‌శేరి,సందీప్‌గుప్త,సంతోష్‌సముద్రాల,బాలవంశీ,లక్ష్మన్‌దైతా,గుండా నరేష్‌గుప్త తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ బుద్ధుడి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**అత్తాపూర్ జూలై22,ప్రభాతవార్త :** వెయ్యి పనికి రాని మాటల కంటే మిమిల్ని శాంతియుతంగా మార్చే ఒక్క మంచి మాట మేలు అన్ని గౌతమ బుద్ధుడు బోధించడని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.సోమవారం అత్తాపూర్ డివిజన్ ముష్క్ మహల్ వద్ద గల హూడా కాలనీ పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన గౌతమ బుద్ధుడి విగ్రహాన్ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గౌతమ బుద్ధుడి బోధనలు సర్వ మానవలికి ఆచరణీయమని ,నిత్యజీవితంలో మనం కూడా కొంతలో కొంత వాటిని అనుసరించాలని ఆయన అన్నారు.అలాంటి మహనీయుడి విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శ్రీరాంరెడ్డి,మున్సిపల్ డిసి రవి కుమార్,మున్సిపల్ సిబ్బంది,తదితరులు ఉన్నారు.

## ప్రజావాణికి ఐదు దరఖాస్తులు : డిసి

**అత్తాపూర్ జూలై22,ప్రభాతవార్త :** ప్రజావాణి సమస్యల పరిష్కారానికి చోరవ చూపుతామని రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి కమిషనర్ రవి కుమార్ పేర్కొన్నారు.సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో డిసి పలువురి నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా డిసి రవి కుమార్ మాట్లాడుతూ....ప్రజావాణికి 5 ఫిర్యాదులు రావడం జరిగిందని వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.సర్కిల్ పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజావాణి ద్వారా ఫిర్యాదు చేయాలని ప్రతి ఒక్కరూ ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో రైతులు జాగ్రత్తలు పాటించాలి

**అత్తాపూర్ జూలై22,ప్రభాతవార్త :** ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు పాటించాల్సిన సూచనలను రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం విడుదల చేసింది.వివిధ పంటలతో పాటు,మురుగునీటి నిల్వను అరికట్టడం,పురుగు మందులు పిచికారి వంటి వ్యవసాయ పనులపై విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు డాక్టర్ రఘురామిరెడ్డి మాట్లాడారు....భారీ వర్షాలు కురిసన ప్రాంతాలలో పొలం నుండి మురుగు నీటిని తీసివేయాలని,రాబోవు మూడు రోజులలో తేలికపాటి నుండి ఓమోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంట పొలాల్లో మందులను పిచికారి చేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలని అన్నారు.ఉరుములు,మెరుపులతో కూడిన వర్ష సూచనలున్నందున రైతులు విద్యుత్ స్థంబాలు,విద్యుత్ తీగలు,చెరువులు,నీటి కుంటలకు దూరంగా ఉండాలని రాష్ట్రంలో అక్కడక్కడ వివిధ జిల్లాలలో ఉరుములు,మెరుపులతో కూడి వర్ష సూచనలున్నందున రైతులు చెట్ల క్రింద నిలబడారదని పశువులు,గొర్రెలు,మేకలను చెట్ల కింద ఉంచకుడదని పలు సూచనలు చేశారు.

## బిసిలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### - తహసీల్దార్ రాములుకు బిజెపి నాయకులు వినతి



**అత్తాపూర్ జూలై22,ప్రభాతవార్త :** బిసి డిక్లరేషన్ అమలు చేయకుండా కాలయాపన కారణంగా బలహీన వర్గాల కుటుంబాలకు జనాభా ప్రతిపాదికన అన్ని రంగాల్లో నష్టం జరుగుతుందని ఓబిసి మోర్చా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సులిగే వెంకటేష్ అన్నారు.రాష్ట్ర బిజెపి ఓబిసి మోర్చా తలపెట్టిన కార్యక్రమాలలో భాగంగా రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులతో కలిసి తహసీల్దార్ రాములకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ....రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే బిసిలకు కులగణను చేపడుతూ రాజ్యాంగపరంగా రావాల్సిన హక్కులను కల్పిస్తామని సిఎం రేవంత్ రెడ్డి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.జనాభా ప్రతిపాదికన 42శాతం ఉన్న బిసి కుటుంబాలకు ఆర్థికంగా రాజకీయంగా పెరిగేందుకు ప్రోత్సహిస్తూ కుల వృత్తుల వారిని ప్రోత్సహించాలని కోరారు.జ్యోతిరావు పూలే బిసి సబ్ ప్లాన్‌ను ఏర్పాటు చేసి ఏడాదికి 20వేల కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పి నిధులు మంజూరు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు.ఎంబిసి కులాలకు ప్రత్యేకమైన హోదా కల్పించాలని ఉన్నత విద్యలు అభ్యసిస్తున్న విద్యార్థులకు ర్యాంకులతో సంబంధం లేకుండా ఫీజు రియింబర్స్‌మెంట్ కల్పించాలని కోరారు.బిసిలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా కో ఆర్డినేటర్ అడికే రాజు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ ముదిరాజ్,చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారే గూడెం మల్లారెడ్డి,ప్రధాన కార్యదర్శి శ్రీధర్ ,రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ వాసు,జిల్లా కార్యదర్శి నేరుట్ల జగన్ రావుల భాష్కర్,రవి ,సుధాకర్,రాజశేఖర్,బాబురావు,విజయ్ కుమార్,మల్లేష్ చారి,జయానంద్ రెడ్డి,మూల శ్రీనివాస్ గౌడ్,కాకులారం కృష్ణ,వెంకట్ రెడ్డి,శశికాంత్ శర్మ,విజయ్ స్వామి క్రాంతి,బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ఐఏఎస్ అధికారి స్మితాసబర్వాల్ భేషరతుగా క్షమాపణలు చెప్పాలి

**ముషీరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** సివిల్ సర్వీస్ ఉద్యోగ అవకాశాలలో దివ్యాంగుల కోటా అవసరమా అంటూ దివ్యాంగులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ భేషరతుగా క్షమాపణలు చెప్పాలని వికలాంగుల మాజీ ఛైర్మన్, టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు డిమాండ్ చేశారు. సోమవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐఏఎస్ అధికారి అయిఉండి, వికలాంగులను చిన్న చూపు చూడటం సరికాదని అన్నారు. ఉన్నతమైన పదవిలో ఉన్న స్మితా సబర్వాల్ విక లాంగుల్లో ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడటం విచారకరమని అన్నారు. వికలాంగుల మనోభావాలను కించపరిచేవిధంగా వ్యాఖ్యలు చేసిన ఆమె యావత్ వికలాంగులకు క్షమాపణలు చెప్పాలని, లేనిపక్షం పీపుల్ డిసేబుల్ యాక్ట్ సెక్షన్ 90 ప్రకారం ఆమెపై కేసు వేయటం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం ప్రధాన కా ర్యదర్శి నల్లెల్ల కిషోర్ మాట్లాడుతూ స్మితాసబర్వాల్ ఇంకా కేసీఆర్ ప్రభుత్వంలో చీఫ్ సెక్రటరీగా ఉన్నట్లు భ్రమ పడుతున్నారని, ప్రజలను కించపరిచే నాయకులు కానీ అధికా రులు కానీ ప్రజా క్షేత్రంలో మనుగడ సాగించలేరని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి పి.బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్, సుక్రవేది, అప్పారావు పాల్గొన్నారు.

## మళ్లీ మన రోజులు వస్తాయి

### -ఎవ్వరూ కూడా అదైర్యపడోద్దు

### -బీఆర్ఎస్ యువ నాయకుడు కార్తీక్ రెడ్డి

**అత్తాపూర్ జూలై22,ప్రభాతవార్త :** మళ్లీ మన రోజులు వస్తాయని ఎవ్వరూ కూడా అధైర్యపడోద్దని బిఆర్ఎస్ యువనాయకులు కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం రాజేంద్రనగర్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయలో రాజేంద్రనగర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ యువ నాయకుడు కార్తీక్ రెడ్డి హాజరై మాట్లాడారు....మాజీ సిఎం కెసిఆర్,కెటిఆర్ ఆశీర్వాదంతో మరింత ముందుకు వెళ్లదమని ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త,నాయకులను కలుపుకొని బస్తీలలో తీరిగి పార్టీ మరింత బలోపేతం చేసుకుందామని అన్నారు.త్వరలోనే రాజేంద్రనగర్ నాయకులు ,కార్యకర్తలు కెసిఆర్,కెటిఆర్ దగ్గరకు తీసుకెళ్లి కల్పిస్తానని అన్నారు.రాజేంద్రనగర్ అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని అన్నారు.కానీ కొందరూ సొంత అవసరాల కోసం పార్టీని విడి అభివృద్ధి కోసమని గొప్పలు చెప్పుకుంటున్నారని పేర్కొన్నారు.బీఆర్ఎస్ పార్టీని ఎవ్వరూ విడిన ఎలాంటి నష్టం లేదని నియోజకవర్గంలో మళ్లీ బీఆర్ఎస్ జెండా ఎగురస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఎవ్వరూ కూడా అధైర్యపడోద్దని మీకు అండగా నేను ఉన్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ధర్మారెడ్డి,కార్పొరేటర్ అర్చన జయప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానించిన దృశ్యం

## ఉత్తమ విద్యా బోధనతోనే ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు

**చిన్నశంకరంపేట, జూలై 22,ప్రభాతవార్త:** ఉత్తమ విద్యా బోధనతోనే ఉపాధ్యాయులు ప్రత్యేక గుర్తింపు పొందుతారని చందంపేట జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తెలిపారు. సోమవారం పాఠశాల నుండి బదలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు, నూతంగా వచ్చిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.పాఠశాల మాజీ విద్యాకమిటి చైర్మన్ కరుణాకర్, మాజీ సర్పంచి శ్రీలత మాట్లాడుతూ ఉపాధ్యాయులు బదలీపై వెళ్లడం బాధగా ఉందన్నారు.అనంతరం ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఏ పాఠశాలకు వెళ్లినా సమయం పాటిస్తూ, అంకిత భావంతో విదులు నిర్వహించాలన్నారు.అనంతరం విద్యార్థుల ఆట,పాటల రూపంలో చేసిన నృత్యాలు అందరిని అలరించాయి. శాలువాతో సత్కరించి ఉపాధ్యాయులకు వీడ్కోలు పలికారు.

## ప్రమోషన్‌పై వచ్చిన ఎల్‌ఎఫ్‌ఎల్ హెడ్మాస్టర్‌కు సన్మానం



ఉపాధ్యాయుడిని సన్మానం చేస్తున్న దృశ్యం

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 22, ప్రభాతవార్త :** ప్రమోషన్‌పై వచ్చిన ప్రధానోపాధ్యాయునికి స్థానిక యూత్‌క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఎస్‌జిటీగా కోనాపూర్‌లో పనిచేస్తూ ఇటీవల జరిగిన ప్రమోషన్లలో ఎల్‌ఎఫ్‌ఎల్ హెడ్మాస్టర్‌గా పదోన్నతి పొంది రామాయంపేట ఎస్‌సి కాలనీకి వచ్చిన ఐరేని రవీందర్‌గౌడ్‌కు స్థానిక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా యూత్ నాయకుడు బైరామ్‌కుమార్ మాట్లాడుతూ రామాయంపేట వాసి అయిన ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌గౌడ్ తమ కాలనీలోని స్కూల్‌కు రావడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో బైరం శంకర్, పాతూరి రాజు, పాఠశాల సిబ్బంది అపర్ణ, ఎస్.కవిత, ఏ.మమతతో పాటు యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వికలాంగులకు క్షమాపణ చెప్పాల్సిందే



మాట్లాడుతున్న వికాలంగుల సంఘం సభ్యులు

**చిన్నశంకరంపేట, జూలై 22, ప్రభాతవార్త:** సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ వికలాంగులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని మండల దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు దేవరాజ్ డిమాండ్ చేశారు. సోమవారం చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ ఉన్నత స్థానంలో ఉండి, వికలాంగులను కించపర్చిన ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ క్షమాపణలు చెప్పాలన్నారు. దివ్యాంగుల చట్టం ప్రకారం న్యాయపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. దివ్యాంగులంటే చులకన అని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విధుల నుండి తోలగించి విషపూరిత వ్యాఖ్యలను వెనక్కి తిసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగుల సంఘం సభ్యులు తుమ్మ శంకర్, పాండు, భూమయ్య, దత్తు పటేల్, యాదగిరి, శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి



పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి రాధాకిషన్ తదితరులు

**కొల్చారం, జూలై 22,ప్రభాతవార్త:** శిక్ష సప్త వారోత్సవాల్లో భాగంగా కొల్చారం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలను మెదక్ జిల్లా విద్యాధికారి రాధాకిషన్, మండల విద్యాధికారి నీలకంఠం, సుదర్శనమూర్తి సందర్శించారు. సోమవారం ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాధాకిషన్ మాట్లాడుతూ పాఠశాలలో టీచర్ లెర్నింగ్ మెటీరియల్ విద్యార్థులచే పరిశీలించి పాఠ్య బోధనకు అనుగుణంగా వీటిని ఉపయోగించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని జిల్లా విద్యాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సఫీయా, బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు శశికళ, సిఆర్పి సాయికుమార్, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 'మై ఆటో ఈజ్ సేఫ్' ప్రారంభించిన సిఐ

**పటాన్‌చెరు, జూలై 22,ప్రభాతవార్త:** జిన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలో సురక్షిత ప్రయాణం కోసం మై ఆటో ఈజ్ సేఫ్ కార్యక్రమాన్ని సీఐ సుధీర్ కుమార్, ఎస్ఐ నాగలక్ష్మీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణికులకు ఆటో డ్రైవర్ అనుచిత ప్రవర్తన లేదా వేధింపులు వంటి ఏవైనా సమస్యలు ఎదురైతే, వారు డ్రైవర్ సీటు వెనక ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయవచ్చని, ఇది వారి మొబైల్ ఫోన్‌లలో ఆటో డ్రైవర్ గురించి సమాచారం ఇస్తుందని తెలిపారు. అలాగే వివరాలను స్క్రీన్ షాట్ తిసుకొని ఫిర్యాదును సమర్పించడం ద్వారా, ప్రయాణికులు తమ సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చూసుకోవచ్చన్నారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

**చిన్నశంకరంపేట, జూలై 22,ప్రభాతవార్త:** పంచాయతీ కార్యాలయంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఈవో సంతోష్ కుమార్ తెలిపారు. ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా రవీందర్

**గజ్వేల్, జూలై 22 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో నూతనంగా సానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన రవీందర్ సోమవారం మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో సానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రవీందర్‌కు అభినందనలు తెలిపారు. మున్సిపాలిటీలో సమస్యలు లేకుండా పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, బొగ్గుల చందు, శ్యామల మల్లేశం తదితరులు ఉన్నారు.



మున్సిపల్ చైర్మన్‌కు పుష్పగుచ్చం అందజేస్తున్న రవీందర్

# కులగణన చేసి బిసిలకు రిజర్వేషన్ పెంచాలి

**బిజెపి గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్**



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నేత మనోహర్‌యాదవ్, తదితరులు

**గజ్వేల్, జూలై 22 (ప్రభాతవార్త):** ఆరు నెలల్లోపు కులగణన చేసి బిసి కమిషన్ నివేదిక ఆధారంగా బిసిలకు రిజర్వేషన్లు పెంచుతామన్న హామీని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్, ఓబిసి మోర్చ పట్టణ అధ్యక్షుడు దువ్వల రాజుయాదవ్ ఆధ్వర్యంలో సోమవారం బిసి డిక్లరేషన్‌ను అమలు చేయాలని గజ్వేల్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బిసి రిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారని, ప్రభుత్వం సివిల్ కన్స్‌ట్రక్షన్, మెయింటనెన్స్ కాంట్రాక్టర్లలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చి తప్పిందన్నారు. గొల్లకుర్మలకు అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే రెండవ దశ గొర్రెల పంపిణీ చేస్తామని, నగదును అకౌంట్‌లలో వేస్తామని కల్లబొల్లి మాటలతో ప్రజలను నమ్మించి మోసం చేసిందన్నారు. మత్స్య సంఘాలకు చేప పిల్లలు పంపిణీ చేయకుండా బీట్‌లు ఆహ్వానించి వంద కోట్ల రూపాయల వరకు అవినీతికి తెరలేపారన్నారు. ముదిరాజ్, గంగపుత్ర, గౌడ్, మున్నూరుకాపు, పద్మశాలి, విశ్వకర్మ, రజక, సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలు అన్నీ తుంగలో తొక్కిందన్నారు. త్వరలో జరగబోయే క్యాబినెట్ సమావేశంలో బిసి డిక్లరేషన్‌పై నిర్ణయం తీసుకోకపోతే బిసిలమంతా ఏకమై ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మన్నెం శశిధర్‌రెడ్డి, బిజెపి గజ్వేల్ పట్టణ ఉపాధ్యక్షుడు కృష్ణాగౌడ్, పట్టణ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి తలారి రాజు, ఓబిసి మోర్చా ఉపాధ్యక్షుడు కాషమైన రమేష్, బిజెవైఎం పట్టణ ఉపాధ్యక్షుడు ఎల్ల మధు, నాయకులు నరేష్, రేవంతుల సురేష్, శివలింగు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### చొప్పరి నరసింహ ముదిరాజ్

**కేశంపేట, జూలై 22, ప్రభాతవార్త** కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు ఎన్ని కల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చొప్పరి నరసింహ ముదిరాజ్ అన్నారు. సోమవారం కేశంపేట మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూ ఎలక్షన్ల ముందు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో భారతీ య జనతాపార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు రొల్ల రఘురాంగౌడ్ బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులు కాణం ఉదయ్‌కుమార్‌గౌడ్ మోటే శ్రీనివాసులు పల్లె అంజయ్య మధుసూదన్‌గౌడ్ పద్మ కృష్ణయ్య ముదిరాజ్ తట్టేపల్ నరసింహ సిల్వర్ లింగయ్య కంచుకోట నరసింహ ఐలయ్య జైపాల్‌రెడ్డి భక్తవత్సల ముదిరాజ్ రమేష్ అశోక్ చొప్పరి వెంకటేష్ మల్లారెడ్డి సతీష్ పాల్గొన్నారు.

## బాధితుడికి ఆర్థిక సహాయం అందజేత

**కేశంపేట, జూలై 22, ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామానికి చెందిన రవిగౌడ్ ఆదివారం తమ పిల్లలను హాస్టల్లో చేర్పించి తిరికి ఇంటికి వస్తుండగా బండి స్కిడై కింద పడిపోవడంతో స్పృహ కోల్పోయాడు. అది గమనించిన అతని స్నేహితులు హుటాహుటిన అతన్ని శంషాబాద్‌లో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న రవి పరిస్థితిని స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా మాజీ జడ్పిటిసి విశాల శ్రవణ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆమెతక్షణమే ఆర్థిక సహాయంగా 5000 వేల రూపాయలను స్థానిక కా ంగ్రెస్ కార్యకర్తల ద్వారా రవిగౌడ్‌కు అందజేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**తలకొండపల్లి, జూలై 22, ప్రభాతవార్త** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన జల్లెల సుగుణమ్మ (70) అనారోగ్యంతో మృతి చెందడంతో స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న మండల కా ంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి 3000 వేల రూపాయలు మృతురాలి కుమారుడు జల్లెల విజయ్‌కుమార్‌కి స్థానిక మాజీ ఎంపిటిసి జోగు రమేష్ ద్వారా కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి తుళ్ల తిరుపతి గౌడ్ ఎండి బషీర్‌జోగు రామచంద్రయ్య బురియాల నరసింహ పట్లాల శివకు మార్ జల్లెల పెద్దయ్య బట్లు గంజాయి మహేష్ నూకం అంజయ్య జల్లె ల నారాయణ మాజీ వార్డు సభ్యులు భక్తులు లక్ష్మీనారాయణ మరి యు గుర్రంపల్లి రాములు బర్ల చెన్నయ్య చలంపల్లి రాములు సాకలి శివ సాకలి సత్తయ్య జోగు విజయకుమార్ స్థానిక సాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన టిఆర్ఎస్ నాయకులు

**శంషాబాద్, జూలై 22, ప్రభాతవార్త** శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కాపుగడ్డకు చెందిన పలువురు టిఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనా మా చేసి భారతీయ జనతాపార్టీలో చేరారు. రాజేంద్రనగర్ నియో జకవర్గంలో కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మైలార్ దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వ ర్‌రెడ్డి సమక్షంలో పార్టీ చేరారు. శంషాబాద్ మున్సిపల్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కొలను పూర్ణచందర్‌రెడ్డి కొలను శాంతన్‌రెడ్డి బంటి రెడ్డి 50 మంది తమ అనుచరులతో బారతీయ జనతాపార్టీలో చేరారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశ భద్రత కోసం తీసుకుంటున్న చర్యలకు ఆకర్షితులై భారతీయ జనతాపార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్‌రాజు యా దవ్ జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి ఉపాధ్యక్షుడు చింతల నంద కిషోర్ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు దేవేందర్ తదితరుల సమక్షంలో బిజెపి కాండుక కప్పుకున్నారు.

## మార్షల్ ఆర్ట్స్‌లో సత్తాచాటిన ఆణిముత్యాలు

**కొత్తూర్, జూలై 22, ప్రభాతవార్త :** మార్షల్ ఆర్ట్స్‌లో తమ సత్తాచాటి ఉత్తమ ప్రతిభ కనబర్చిన చిన్నారులు కొత్తూర్ పురపాలక పరిధిలోని తిమ్మాపూర్‌కు చెందిన విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్ జపాన్ కాటే అసోసి యేషన్ ఆఫ్ ఇండియా మాస్టర్ శివకృష్ణ నేతృత్వంలో మార్షల్ ఆర్ట్స్ విన్యాసాలను అభ్యసించిన విద్యార్థులు. 1వ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2024 కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియం యూసుఫ్‌గూడలో తమ ప్రతిభ కనబరిచారు. ఈ మార్షల్ ఆర్ట్స్ టోర్నమెంట్‌లో మొదటి స్థానం గోల్డ్ మెడల్ సాధించిన విద్యా ర్థులు ప్రదీప్, యశ్వంత్,వాసుదేవ్ రెండవస్థానంలో సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థులు రీత్విక్, అవినాష్, గీతేశ్వర్ విద్యార్థులు బహు మతులు కైవసం చేసుకున్నారు. వీరితోపాటు మాస్టర్ శివ కృష్ణగౌడ్ అవార్డు సర్టిఫికెట్ అందుకున్నారు. శివకృష్ణగౌడ్ మాస్టర్ మాట్లాడుతూ.... చిన్నారులు బలంగా దృఢంగా ధైర్యంగా ఉండాలంటే ఖచ్చి తంగా మార్షల్ ఆర్ట్స్ కరాటే నేర్చుకోవాలన్నారు. దీని ద్వారా విద్యా ర్థులు శరీర దృఢత్వంతో పాటు ఆత్మరక్షణ కాపాడుకునేందుకు మార్షల్ ఆర్ట్స్ ఎంత దోహద పడుతుందన్నారు. చిన్నారులు ప్రతి ఒక్కరు మార్ష ల్ ఆర్ట్స్‌ను ఆస్వాదించుకోవాలన్నారు. కరాటే చాంపియన్‌షిప్ పోటీలో గెలిచిన విద్యార్థులను తల్లిదండ్రులు, తెలంగాణ స్టేట్ స్కూల్స్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చెన్నయ్య అభినందించారు.

## గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి : మాజీ సర్పంచ్

**షాబాద్, జూలై 22, ప్రభాతవార్త :** గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పెదవేడు మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం షాబాద్ మండల పరిధిలోని పెదవేడు గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా రోడ్డు మరమ్మత్తులు చేసి రోడ్డుకు ఇరువైపుల పిచ్చు మొ క్కలను తొలగించడం తొలగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ.... అధికారంలో ఉన్న లేకున్న గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని గ్రామస్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు జనార్దన్‌గౌడ్, నవీన్‌గౌడ్, గోపాల్, రాఘవేందర్, సూర్యకాం త్‌రెడ్డి, యాదయ్య, కృష్ణ, చింటు, రాజు తదితరులు ఉన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**శంషాబాద్, జూలై 22, ప్రభాతవార్త** రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకా ష్‌గౌడ్ చేతులమీదుగా సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం లబ్దిదారులకు అందజేశారు. శంషాబాద్ మండలంలోని 16 మంది లబ్దిదారులకు నాలుగు లక్షల ఇరవై రెండు వేల ఐదు వందల రూపా యల విలువైన చెక్కులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో సీని యర్ నాయకులు కొడి గంటి చంద్రరెడ్డి మాజీ జడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్ చిన్నగోల్కొండ సింగిల్విండో చైర్మన్ దవణాకర్‌గౌడ్ గ్రా మ నాయకులు మల్లిఖార్జున్ ప్రభాకర్‌గౌడ్ సిద్దయ్య మైలారం రాజు చం దు శివగౌడ్ దండు శివ అక్షయ్ ముదిరాజ్ కుమార్ హరీష్ శంకర్ పాల్గొన్నారు.

## బిసిలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**యాచారం జూలై 22, ప్రభాతవార్త :** ఓబిసి మోర్చా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సోమవారం యాచారం తహసీల్దార్ కార్యాలయం సిబ్బందికి ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు వల్లపు నరేష్ ఆధ్వర్యంలో గత ఎన్నికలలో బిసిలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్య/లు కొప్పు భాష మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డి బహిరంగ సభలో చెప్పినట్టు బిసి డిక్లరేషన్ , బిసి రిజర్వేషన్ అమలు చేయాలని,బిసి కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెనుకబడిన కులాలకు సబ్సిడి కింద లోన్స్ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రవీందర్, బిజెపి సీనియర్ నాయకులు నాగిని యాదయ్య,గొల్లపల్లి జంగయ్య గౌడ్, రమేష్, జంగయ్య,శ్రీధర్ గౌడ్,విజయ్ కుమార్, శ్రీశైలం, పుష్పాల శాంతి కుమార్,కృష్ణ,పత్తి రాజు, భాష, శ్రీశైలం, ఐలేష్, సంతోష్ గుప్తా,బిజెవైఎం మండల నాయకులు నాగరాజు, శ్రీనాథ్, శివమోడీ, సాయికుమార్, సంజీవ్, రవిచందర్, యోగీశ్వర్, పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మాజీ ఎంపిటిసి ఆర్థిక సహాయం

**యాచారం జూలై22,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని మంథన్ గౌరెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కడారి యాదయ్య ఆధ్వర్యంలో మాజీ ఎంపిటిసి జ్యోతి అరవింద్ నాయక్ మరణించిన పఠాన్ అజీస్ ఖాన్ కుటుంబానికి 5 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు..ఈ కార్యక్ర మంలో శ్రీనివాస్,సీతారం,శ్రీను, సోమ్లా, ఉపేందర్,కిషన్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## కనుమరుగవుతున్న శిలా ఫలకాలు

**యాచారం జూలై 22, ప్రభాతవార్త :** సంత్సరాలు గడిచిన అభివృద్ధి పనులను గుర్తు చేసుకునేలా ఉండే శిలాఫలకాలు నేడు తాత్కా లికమైపోతున్నాయి. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం అధికారుల అలసత్వంతో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి పనులను సూచించే శిలాఫలకాలు మరిగిపోతున్నాయి. 50 ఏళ్లనాటి శిలపలాకాలు నేడు పట్టణ ప్రాం తాలలో ప్రధాన గ్రామాలలో కనిపిస్తూ ఉంటాయి. వాటిని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మించేవారు నేడు తాత్కాలికంగా వాటిని స్టీల్ షీట్‌తో ఏర్పాటు చేయడం వలన వేసిన మరు సటి రోజే కనిపిం చకుండా పోతుందని పలు వురు ప్రజా ప్రతినిధులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. భవిష్యత్తు తరాలవారికి శిలాఫలకాలు ఎంతో ఆదర్శంగా నిలిచి మరింత అభివృద్ధి జరిగే అవకాశం ఉన్న వాటిని విస్మరిస్తూ కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం చేయడం చాలా బాధాకరమని ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.రాళ్లతో చేక్కబడినవే ఏళ్ల తర బడి సూచిక బోర్డులా ఉంటాయని స్టీల్లో తయారు చేసిన బోర్డు తాత్కాలికంగా ఉంటున్నాయని వాటితో అభివృద్ధి పనులని కనిపించకుడా పోతున్నాయని ఇకపైన రాళ్లతో చేక్కబడిన శిలాఫల కాలనీ ఏర్పాటు చేయాలని లేదంటే అభివృద్ధి పనుల సంకేతాలు కనుమరుగైపోతుందని గుర్తు చేస్తున్నారు.

## మృతుడి కుటుంబానికి బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ సాయం

**యాచారం జూలై 22,ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న వారికి బిఎన్ఆర్ ట్రస్ట్ ఆర్థిక సాయం ఎల్లవేళలా ఉంటుందని చైర్మన్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆదివారం రాత్రి మృతి చెందిన తెలగమల్ల రాములమ్మ కుటుంబానికి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో కొంగళ్ల జోగిరెడ్డి,కంబాలపల్లి మల్లారెడ్డి, మాజీ వార్డు సభ్యులు అనితా రవీందర్,ఉమ రాణి, అలెగ్జాండర్, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో కాలయాపన తగదు

**తహసీల్దార్ ఆఫీసు వద్ద నిరసన వ్యక్తం తెలిపిన బిజెపి ఒబిసి మోర్చా**

**కొత్తూర్, జూలై 22, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలోని బీసీ డిక్లరేషన్ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని బీజేపీ ఓబీసీ మోర్చా మండిపడింది. కొత్తూర్ మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు మంగలి రమేష్ బీజేపీ ఓబీసీమోర్చా ఆధ్వ ర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను కాలయాపన చేస్తున్నారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి కా మారెడ్డి ఎన్నికల సభలో బీసీ డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు ఇచ్చిన హామీలు, ప్రభుత్వంలోకి వచ్చి ఆరు నెలలలోపు కులగణన చేసి బీసీ కమి షన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామన్నారు. స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23శాతం నుండి 42శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్ మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు. గొల్ల కురుమలకు అధికారంలోకి వచ్చిన 100రోజులోనే రెండవ దశ గొర్రెల పంపిణీకి సంబంధించి రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుని అకౌంట్‌లో వేస్తామన్న హామీ మరిచి గొల్ల కురుమలను మోసం చేశారు. బీసీ సబ్‌ప్లాన్‌కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్‌లోనే చట్టబద్ధమైన హోదాతో జ్యోతిరావుపూలే బీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసి ఏడాదికి 20వేల కోట్ల రూపాయల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి 8నెలలు గడుస్తున్న నిధుల విషయంపైన ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఎంబీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయలేదు. అన్ని బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పోరేషన్లు ఏర్పాటు చేసి బీసీ యువతకు చిరువ్యాపారాలు నిర్వహించుకునేందుకు ఉన్నత విద్య కోసం వడ్డీ లేకుండా,పూచికత్తు లేకుండా పది లక్షల రుణాలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచిపోయారు. ఈ హామీలపై నిరసనగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా నిరస న కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం వారం రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే లక్షల మంది బీసీలతో అన్ని కలెక్టరేట్లలో ధర్నాలు, నిరసనలు, దీక్షలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో దేవల్లి ఆశోక్‌గౌడ్, అమ్దాపూర్ నరసింహాగౌడ్, శేఖర్‌గౌడ్, రణదీర్‌గౌడ్, సుధాకర్, మోహన్‌సింగ్‌నాయక్, శ్రీశైలం, గణేష్, నరసింహ, హన్మంత్‌నాయక్, శంకర్‌నా యక్, లింగంనాయక్, మహేందర్‌రెడ్డి, బీజేపీ నాయకులు ఉన్నారు.

## బురదమయంగా రోడ్డు.. ఇబ్బందుల్లో ప్రయాణికులు

**మర్పల్లి జూలై 22 ప్రభాతవార్త :**

మర్పల్లి నుండి పట్లూర్ వెళ్లె ఆర్ ఆండ్‌బి రోడ్డు సాయిబాబా మందిరం వద్ద నూతన కల్వర్టు కట్టి బీటి వేయకుండా వదిలేయడంతో ఆప్రాంతమంతా బురద మయంగా మారడంతో ద్విచక్ర వాహనాలు జారిపడి పలువురు ఇబ్బందులకు గురయ్యారునిన్న గురుపూర్ణిమ కావడంతో మందిరానికి వెళ్లి వస్తున్న భక్తులు తీవ్రఇబ్బందులకు గురికావడంతో మర్పల్లి గుడెం రాములు అధికారులకు పోన్ చేసి ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు తెలుడంతో స్పందించిన ఆధికారులు జేసిబి తీసుకువచ్చిబురదను తోలగించారు.



మాట్లాడుతున్న పద్మశాలి సంఘం ఎన్నికల నిర్వాహకులు

## పద్మశాలి సంఘం ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

**గజ్వేల్, జూలై 22 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పద్మశాలి ఎన్నికలను ఆగస్టు 4వ తేదీ ఆదివారం పద్మశాలి సంఘం భవనంలో నిర్వహించడం జరుగుతుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తలకొక్కుల రాజు, కమిటీ సభ్యులుగా గాడిపల్లి భాస్కర్, ఏడెల్లి రామచంద్రం, బొల్లిబొత్తుల దేవదాస్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం పద్మశాలి సంఘం భవనంలో సమావేశం నిర్వహించారు. నామినేషన్ తేదీ ఈనెల 23వ తేదీ మంగళవారం నుండి 24వ తేదీ బుధవారం సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ ప్రక్రియ జరుగుతుందని, అలాగే నామినేషన్లను పరిశీలించి పోటీదారుల లీస్టు ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. 25న గురువారం 10 గంటల నుండి 26వ తేదీ శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరన ఉంటుందని, అలాగే శుక్రవారం పోటీచేసే అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేయనున్నట్లు తెలిపారు. శనివారం పోటీదారులకు డమ్మీ బ్యాలెట్ పేపర్ ఇచ్చి ప్రచారం నిర్వహించుకునేవిధంగా వెసులుబాటు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికలను సజావుగా జరిగేవిధంగా పద్మశాలి సంఘం సభ్యులు సహకరించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాత్కాలిక అధ్యక్షుడు తలకొక్కుల దుర్గాప్రసాద్, మాజీ అధ్యక్షుడు గాడిపల్లి శ్రీనివాస్, పద్మశాలి సంఘం నాయకులు స్వర్గం రాజేశం, పేర్ల శ్రీనివాస్, తుమ్మ శ్రీనివాస్, సూరం లింగం, రాజారామ్, గుండు లక్ష్మణ్, సబ్బని నరేష్, వలందాస్ సత్యం, గాడిపల్లి బలరాం, చెప్యాల శ్రీనివాస్, తలకొక్కుల ప్రేమ్‌కుమార్, నేత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగలో బిఆర్ఎస్ పార్టీ నేతలు

**పటాన్‌చెరు, జూలై 22,ప్రభాతవార్త:** జిన్నారం మండలం రాలకత్వ గ్రామంలో బోనాల పండుగలో పటాన్‌చెరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మెట్టు కుమార్‌యాదవ్, బొల్లారం నాయకులు కొలన్ బాల్‌రెడ్డి, ఈ సందర్భంగా మెట్టు కుమార్‌యాదవ్ మాట్లాడుతూ ఆషాడం మాసంలో వచ్చే బోనాల పండుగ సందర్భంగా రాలకత్వ గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను సుఖ సంతోషాలతో చూడాలని అమ్మవారిని కోరుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు నాయికోటీ రాజేష్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, భార్గవ్, నరేందర్, జనార్ధన్, సత్యనారాయణ, శ్రీశైలం యాదవ్, శ్రీధర్‌గౌడ్, కృష్ణగౌడ్, సాయి భరత్, భీమ్‌రావ్, గణేష్, శాంతవర్మరెడ్డి, సుధాకర్ యాదవ్, దేవేందర్, రామకృష్ణ, కుమార్ యాదవ్, అంజిగౌడ్, సాని గణేష్, రైని శ్రీను,శ్రీనివాస్ యాదవ్, పాపయ్య, నవీన్, నర్సింగరావు, రాజు, వీరేష్ పాల్గొన్నారు.

## 11వ రోజుకు చేరిన రైతుల రిలే నిరాహార దీక్షలు



రైతుల నిరాహార దీక్షలో కూర్చున్న భూనిర్వాసితులు

**నర్సాపూర్, జూలై 22, ప్రభాతవార్త :** కొండపోచమ్మ కాలువలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ భూనిర్వాసిత రైతులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు సోమవారంతో 11వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కొండపోచమ్మ కాలువ 2018వ సంవత్సరంలో సర్వే చేసి మార్కింగ్ చెయ్యడం జరిగింది. ఈ కాలువ యొక్క ముఖ్య ఉద్దేశం 56 గ్రామాలకు సుమారు 30,000 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యం కానీ ప్రస్తుతం ఈ 56 గ్రామాలు కూడా హెచ్‌ఎండిఏ పరిధిలో వున్నాయి. అంతే కాక రీజనల్ రింగ్‌రోడ్డు లోపల వుండటంవల్ల భవిష్యత్తులో ఈగ్రామాలు వాణిజ్య పరంగా అభివృద్ధి చెంది, ఐటీ కారిడార్‌లు, ఎడ్యుకేషనల్ హబ్ మరియు కమర్షియల్ వెంచర్లు ఏర్పడి రానున్న 15 నుండి 20 సంవత్సరాలలో మూసి నదిలా మావే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ఈ కాలువ రద్దు చేసి భవిష్యత్ తరాలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాము. ఈ దీక్ష కార్యక్రమంలో జగ్య తండ, చెన్నాపూర్, పెద్దచింతకుంట, మరియు చిన్న చింతకుంట రైతులు నరసింహారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కిషన్ నాయక్, అంజాగౌడ్, గుండె అంజయ్య, పోచయ్య, తుక్కయ్య పాల్గొన్నారు.

## బోనాల పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

### మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మెన్ అశోక్‌గౌడ్

**నర్సాపూర్, జూలై 22, ప్రభాతవార్త :** నర్సాపూర్ పట్టణంలో నిర్వహించబోయే బోనాల పండుగను అందరూ కలసి మెలసి ప్రశాంతంగా జరుపుకోవాలని మున్సిపల్ చైర్మెన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మెన్ అధ్యక్షతన బోనాల పండుగ నిర్వహణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నర్సాపూర్ పట్టణంలో బోనాలు పండుగను ఈనెల 28న ఆదివారం, 29 సోమవారం రోజులలో నిర్వహించుటకు గ్రామ పెద్దల సమక్షంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జైత్‌రామ్‌నాయక్, అగ్రికల్చర్ ఏవో చంద్రవేణి, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పంబల బిక్షపతి, కౌన్సిలర్స్ సంఘసాని సురేష్, ఎరుకల యాదగిరి, ఆంజనేయులు గౌడ్, బాల్‌రెడ్డి, కుమ్మరి నాగేష్, ఎర్రగొల్ల రమేష్, గ్రామ పెద్దలు దండు దశరథ, కొండి దుర్గేష్, గుండం శంకర్, సాలె కృష్ణ, సర్వేష్, నరేష్, రమేష్ యాదవ్, శానిటైజర్ ఇన్‌స్పెక్టర్ సల్ల మురళి, నాయకులు ఫైజాన్, సైఫ్ అలీ, వార్డ్ ఆఫీసర్స్ పరశురాంరెడ్డి, ఆంజనేయులు, దుర్గేష్, రాములు, శోభారాణి, విజయలక్ష్మి, మున్సిపల్ సిబ్బది పాల్గొన్నారు.

## పిఆర్ ఏఈ స్వామిదాస్ బదిలీ

**నర్సాపూర్, జూలై 22, ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రంలో పంచాయతీరాజ్ ఏఈగా విధులు నిర్వహిస్తున్న స్వామిదాస్ పదోన్నతిపై బదిలీ అయ్యారు. పంజాయతీ రాజ్ శాఖలో డిప్యూటీ డిఈగా పదోన్నతి పొంది కామారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. నర్సాపూర్‌లో ఆయన పిఆర్ ఎఈ గా కొన్ని సంవత్సరాలుగా మండలానికి మంచి సేవలు అందించారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

## పోస్టర్ విడుదల చేసిన ఎస్ఐ

**జిల్లెడు చౌదరిగూడ, జూలై 22,(ప్రభాతవార్త):** పోటోట్రేడ్ ఎక్స్పో పోస్టర్, ధరల పట్టిక పోస్టర్‌ను జిల్లెడు చౌదరిగూడ మండల ఎస్ఐ విజయ్‌కుమార్ సోమవారం విడుదల చేశారు. ఈనెల 26,27,28తేదిలలో హైదరాబాద్ లోని ఎల్బీ నగర్ కేబీఆర్ కన్వెన్షన్ హాల్లో పోటో ట్రెడ్ ఎక్స్పో ఉంటుందని పోటో గ్రాఫర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాకుబ్ తెలిపారు.


మాట్లాడుతున్న వీరన్న నాయక్

## దాశరథికి ఘన నివాళులు

**హుస్నాబాద్, జూలై 22, ప్రభాతవార్త :** పేదల రక్తంలో విప్లవాన్ని నింపిన గొప్పవ్యక్తి దాశరథి కృష్ణమాచార్యులు అని హుస్నాబాద్ నియోజకవర్గ జెఎసి కోఆర్డినేటర్ మేకల వీరన్నయాదవ్ అన్నారు. సోమవారం ఆయన 99వ జయంతి కార్యక్రమాన్ని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ ఉద్యమకారులు, మేధావులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దొరలు, జమిందారులు, నిజాంలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటాలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, టిపిసిసిమెంబర్ కేడం లింగమూర్తి, నాయకులు శంకర్, మల్లేశం, ఐలేష్‌యాదవ్, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు, లక్ష్మన్, ప్రాన్సిస్, మైదంశెట్టి వీరన్న, కొమురయ్య పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

**బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్‌బాబు**


తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందిస్తున్న బిజెపి నాయకులు

**హుస్నాబాద్, జూలై 22, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వారం రోజుల్లో అమలుచేయాలని బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్‌బాబు, ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని సతీష్ డిమాండ్ చేశారు. సోమవారం బిజెపి, ఓబిసి మోర్చ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన డిక్లరేషన్ అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే బిసి కులగణన చేపట్టి రిజర్వేషన్లు 42 శాతం పెంచుతామని హామీ ఇచ్చి తుంగలో తొక్కారని ఆరోపించారు. అంతేకాకుండా గొల్ల కురుమలకు రెండు లక్షల ఇస్తామని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. ఈ హామీలు వారం రోజుల్లో అమలు చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు, తహసీల్దార్ కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం అధికార ప్రతినిధి భూషంకరాచారి, నాయకులు రాంప్రసాద్, ఆకోజు అరుణ్, లక్ష్మయ్య, రాజేందర్, అనంతస్వామి, రవీందర్, సంతోష్, వెంకటేష్, సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ


న్యాల్‌కల్‌లో ప్రజావాణిలో ధరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

**న్యాల్‌కల్, జూలై 22, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశాల మేరకు న్యాల్‌కల్‌లోని రెవిన్యూ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమంలో మొదటి రోజైన సోమవారం 3 ధరఖాస్తులు వచ్చినట్లు డిప్యూటీ తహసీల్దార రాజిరెడ్డి తెలిపారు. ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి పరిష్కరిస్తారని రాజిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ భూపాల్, ఇంచార్జి ఎంపిడిఓ సురేష్, ఏపిఓ రంగారావు, ఏఈఓ ఈనా రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమా దరఖాస్తుల స్వీకరణ


దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎ.వెంకటేశం వ్యవసాయ విస్తీర్ణాధికారి

**కంగ్టి, జూలై 22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రామ్‌తీర్థం రైతు వేదికలో అర్హతగల రైతులు దరఖాస్తులు చేసుకోవాలని ఎ.వెంకటేశం వ్యవసాయ విస్తరణ అధికారి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నూతనంగా కొత్త పట్టాదారు, గతంలో పట్టాదారు పాస్‌పుస్తకం ఉండి రైతుబీమాకు దరఖాస్తులు చేసుకోని రైతులు ఈనెల 28వ తేదీలోగా చేసుకోవాలన్నారు. కొత్తగా పట్టాదారు పాసు పుస్తకం పొందిన రైతులు రైతు బీమా దరఖాస్తుల స్వీకరణ ఆగస్టు 5వ తేదీనాటికి చివరితేదీగా ప్రభుత్వం ప్రకటించింది. గడువు తేదీలోగా రైతులు దరఖాస్తులుచేసుకోవాలని ఆయన కోరారు.

## నకిలీ అల్లంతో ప్రజలను మోసం చేస్తున్న వ్యాపారులు

**జహీరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** నకిలీ అల్లంతో నాణ్యమైన అల్లంకు డిమాండ్ తగ్గించి రైతులను, ప్రజలను వ్యాపారులు మోసం చేస్తున్నారని అల్లం రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని మల్లికార్జున కిసాన్ మార్ట్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రైతులు మాట్లాడుతూ అల్లం పక్వానికి రాకముందే కేరళ లేత అల్లంను దిగుమతిని ప్రోత్సాహిస్తూ నాణ్యమైన అల్లంకు డిమాండ్ లేకుండా చేస్తున్నారన్నారు. జహీరాబాద్ ప్రాంత అల్లం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఇటీవల రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ఎన్.గిరిధర్‌రెడ్డికి, జహీరాబాద్ పార్లమెంట్ నాయకులు ఉజ్వల్‌రెడ్డి సహకారంతో మంత్రి దామోదర్ రాజనర్సింహా దృష్టికి తీసుకెళ్లామన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహా విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షించిన పక్వానికి రాని కేరళ అల్లం అమ్మకాలు 3 నెలలపాటు ఆగిపోయేలా చేయాలని ఆదేశించడంతో అల్లం రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. జహీరాబాద్ ప్రాంతం అల్లం పంట సాగుకు పెట్టింది పేరుగా ఉందని, ఇక్కడ పండిన అల్లం దేశ విదేశాలకు ఎగుమతి అవుతుందన్నారు. జహీరాబాద్ ప్రాంతంలో ప్రభుత్వం కోల్డ్‌స్టోరేజ్ సౌకర్యం కల్పించాలని అల్లం పండించే రైతులు ధనశ్రీ శ్రీరాం, శ్రీనివాస్‌రెడ్డి, పి వెంకట్‌రెడ్డి, సజ్జాపూర్ రమేష్‌రెడ్డి, ధనశ్రీ రవీందర్‌రెడ్డి, రాజనెల్లి పాపిరెడ్డి, రంజోల్ నల్ల జగన్నాథ్‌రెడ్డి, చౌల సంజీవరెడ్డి, మల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న రైతులు


కందిలో ప్రజా వాణిలో ధరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు


సదాశివపేటలో ప్రజావాణిలో ధరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

# ప్రజాసమస్యల పరిష్కారానికే 'ప్రజావాణి'

**కంగ్టి, జూలై 22 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామని తహశీల్దార్ విష్ణు సాగర్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం స్పెషల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజావాణిలో భాగంగా రామ్‌తీర్థ గ్రామానికి చెందినవారు భూ సమస్యలపై దరఖాస్తులు చేసుకున్నారు. అదేవిధంగా కంగ్టికి సంబంధించిన భూ సమస్యపై దరఖాస్తులు అందజేశారు వీటిని పరిశీలించిన సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. సమస్యలు ఇక్కడ పరిష్కారం కాకపోతే పైఅధికారులకు నివేదికలు అందజేస్తామన్నారు. ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇందులో భాగంగా గృహజ్యోతి ప్రజాపాలన అధికారిగా నియమించమన్నారు. అగ్రికల్చర్ ఏఓ ప్రవీన్‌చారి రైతుబంధు రైతు బీమా రుణమాఫీ ఏవైనా సమస్యలుఉంటే పరిష్కరిస్తామని అన్నారు. ఎంపీడీఓ సత్తయ్య నర్సరీకి సంబంధించి గ్రామాల్లో రైతులు పోలాల్లో చెట్లు నాటుకునేందుకు నర్సరీల్లో సిద్ధంగా ఉన్నాయని అన్నారు. ఎవరైనా చెట్లు అవసరమై వారు ఉంటే గ్రామ కార్యదర్శికి సంప్రదించాలని అన్నారు. ప్రతి సోమవా

**ప్రజావాణిలో 3 దరఖాస్తులు...**

**కంది, జూలై 22, ప్రభాతవార్త:** మండలకేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 3 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ విజయలక్ష్మి రాథోడ్ తెలిపారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మండల ప్రజలకు సూచించారు. రం ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పకుండా పాల్గొనాలని తహశీల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రవీన్‌చారి, ఎంపీడీఓ సత్తయ్య, జూనియర్ అసిస్టెంట్లు రవుఫ్, వినోద్, డిప్యూటీ ఎమ్మార్వో జుబేర్‌ఆహ్మద్, లైన్ ఇన్స్‌పెక్టర్ బాబు, ఆర్.ఐ. లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

**సదాశివపేటలో...**

**సదాశివపేట, జూలై 22, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని రెవిన్యూ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు పాల్గొని ప్రజలు అందించిన 4 ధరఖాస్తులను స్వీకరించామన్నారు. అందిన ధరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులు పరిష్కరిస్తారన్నారు. ప్రజలు ప్రజావాణిని సద్వినియోగంచేసుకోవాలని తహసీల్దార్ సూచించారు.


చౌటకూరు ప్రజావాణిలో ధరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

**చౌటకూరులో...**

**చౌటకూరు, జూలై 22, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశాల మేరకు చౌటకూరులోని రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజల నుంచి 3 ధరఖాస్తులను స్వీకరించినట్లు ఉప తహసీల్దార్ మన్నె కిరణ్ తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కిరణ్ సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


ఎస్ఐ నరేష్‌ను సన్మానిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## ఎస్‌ని సన్మానించిన బిఆర్ఎస్ నేతలు

**ఝరాసంగం, జూలై 22, ప్రభాతవార్త:** ఝరసంగం ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన టి నరేష్‌ను బిఆర్ఎస్ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశం మాచనూరు ఆధ్వర్యంలో నాయకులు పోలీసు ఠాణాలో మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు తమవంతు సహకారం అందచేస్తామని వెంకటేశం మాచనూర్ ఎస్ఐకి హామి చేశారు. కార్యక్రమలో తాజీ మాజీ సర్పంచ్‌లు జగదీశ్వర్, కేతకి ఆలయ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## కెసిఆర్ కాలనీ రోడ్డు సమస్య పరిష్కరిస్తా

**రామాయంపేట మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్**

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 22, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని కేసీఆర్ కాలనీ (డబుల్‌బెడ్‌రూమ్)కి వెళ్లే రోడ్డును త్వరితగతిన పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం కాలనీ ప్రజల విజ్ఞప్తి మేరకు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి హమాలీ కాలనీ, వెంకటేశ్వర కాలనీ మీదుగా కేసీఆర్ కాలనీ వరకు రోడ్డును మున్సిపల్ కమీషనర్ దేవేందర్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు విషయమై త్వరలో పనులు చేపడతామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు కౌన్సిలర్ బొర్ర అనిల్ కుమార్, కాలనీ సంఘం అధ్యక్షుడు కట్ట ప్రభాకర్‌తోపాటు కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.


డబుల్ బెడ్‌రూమ్‌లకు వెళ్లేదారిని పరిశీలిస్తున్న పల్లె జితేందర్‌గౌడ్


జవాన్ బొక్కి వెంకటేష్‌ను సన్మానించిన దృశ్యం

## ఆర్మీ జవాన్‌కు సన్మానం

**మర్కుక్, జూలై 22 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని శివారువెంకటాపూర్ గ్రామానికి చెందిన జవాన్ బొక్కి వెంకటేష్ ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో పనిచేసే శాంతి సేన కోసం ఎంపిక కావడం అభినందనీయమని సిద్దిపేట జిల్లా బిజెపి మాజీ ఆర్మీ సెల్ కన్వీనర్ రిటైర్డ్ ఆర్మీ నీల చంద్రం తెలిపారు. సోమవారం జవాన్ బొక్కి వెంకటేష్‌తో పాటు అతని తల్లి దండ్రులు బొక్కి ముత్యాలు, లక్ష్మిలను సన్మానించారు. ఈ సందర్భంగా నీల చంద్రం మాట్లాడుతూ చిన్ననాటి నుండే ఆర్మీలో చేరి దేశ సేవ చేయాలనే బలమైన కోరిక వెంకటేష్‌కు ఉండడంతో ఇంటర్మీడియెట్ పూర్తి కాగానే గజ్వేల్‌లోని ఆజాద్ డిఫెన్స్ అకాడమీలో చేరి 18 సంవత్సరాల వయస్సు లోనే ఆర్మీలో ఎంపికయ్యారని తెలిపారు. 2018 సంవత్సరంలో ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వెంకటేష్ మద్రాస్ రెజిమెంట్‌లో కార్యనియుక్తుడై ఉన్నాడని తెలిపారు. ఈ మధ్యనే ఆర్మీలో అతికష్టమైన రాష్ట్రీయ రైఫిల్లో ఆంటీ టెర్రరిస్ట్ ఆపరేషన్‌లో పాల్గొని వచ్చిన వెంకటేష్ ఆరు నెలలు తిరగకుండానే ఐక్యరాజ్య సమితి పరిధిలో పనిచేసే శాంతి సేనలో ఎంపిక కావడం సిద్దిపేట జిల్లాకే గర్వకారణమని నీల చంద్రం తెలిపారు.

## గీతం స్కాలర్ వివేకానంద రాయంకి పిహెచ్‌డి

***పటాన్‌చెరు, జూలై 22, ప్రభాతవార్త:***

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లోని గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి వివేకానంద రాయకి డాక్టరేట్‌కు అర్హత సాధించారు. ఇంటర్వేల్ వాల్యూడ్ వేరియేషనల్ ప్రోగ్రామింగ్ ప్రాబ్లమ్స్‌కు కొన్ని పరిష్కార విధానాలపై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ కుమ్మరి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. వివేకానంద సిద్ధాంత వ్యాసం నిర్దిష్ట తరగతి విరామం-విలువ గల వైవిధ్య సాక్షిక ప్రోగ్రామింగ్ సమస్యల పరిష్కారానికి ఉద్దేశించి వినూత్న పద్ధతులను అందిస్తుందన్నారు. రాయంకికి సమర్పించి సిద్ధాంత వ్యాసం పిహెచ్‌డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ఇంచార్జి ప్రిన్సిపల్ డాక్టర్ మెహతర్ రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు సిబ్బంది పలువురు అభినందించారు.

# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు: మున్సిపల్ చైర్మన్ రాజమౌళి


18వ వార్డులో మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి


12వ వార్డులో మొక్కలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్

**గజ్వేల్ టౌన్, జూలై 22 (ప్రభాతవార్త):**

పచ్చనిచెట్లు ప్రగతికి మెట్లు అని, పర్యావరణాన్ని ప్రతి ఒక్కరూ పరిరక్షించాలని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో సోమవారం మున్సిపల్ చైర్మన్ ఇంటింటికి పండ్లు, పూల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు రక్షించాల్సిన బాధ్యత చేపట్టాలన్నారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షుడు మల్లేశంగౌడ్, తోట అమరేందర్‌రావు, యువ నాయకుడు ఎన్‌సి.సంతోష్, నాయకులు రాజారామ్, అయిత సత్యనారాయణ, రవీందర్, దొంతుల సత్యనారాయణ, గుంటుకు యాదగిరి, కొమురవెల్లి ప్రవీణ్, బిక్షపతి, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

**12వ వార్డులో...**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ సోమవారం ఇంటింటికి మొక్కలు పంపిణీచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు జమీల్ పాల్గొన్నారు.


జగద్గురువుకు జ్ఞాపికను అందచేస్తున్న అన్మిశెట్టి జయప్రకాష్

## ముగిసిన శివపంచాక్షరి కోటి జప యజ్ఞం మహోత్సవాలు

**సదాశివపేట, జూలై 22, ప్రభాతవార్త:** పట్టణంలోని చౌకీ మఠంలో వీరశైవ సమాజం ఆధ్వర్యంలో జూలై 13వ తేదీనుంచి నేత్రపర్వంగా కొనసాగుతున్న శివ పంచాక్షరి కోటి జపయజ్ఞం మహోత్సవాలు గురుపౌర్ణమి పర్వదినాన శోభాయమానంగా ముగిసాయి. గురుపూర్ణిమను పురస్కరించుకుని జగద్గురువు డాక్టర్ చంద్రశేఖర్ మహాస్వామిని పల్లకిలో కూర్చుబెట్టి భజనలు చేస్తూ చౌకీ మఠం నుంచి పట్టణంలోని పురవీధుల గుండా మేళతాళాలతో ఊరేగించారు. కార్యక్రమంలో సమాజం అధ్యక్షులు చీల మల్లన్న, ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం, గౌరవ అధ్యక్షులు బోడగామ శ్రీశైలం, కోశాధికారి పులుమామిడి వీరేశం, ఉపాధ్యక్షులు గంతల బస్వరాజ్, కొవ్వూరి విజయ్‌కుమార్, అర్చకులు, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

**జగద్గురువును సన్మానిస్తున్న అన్మిశెట్టి జయప్రకాష్...**

పట్టణంలోని చౌకిమఠంలో కాశీ జగద్గురువు 1008 డాక్టర్ చంద్రశేఖర్ మహాస్వామిని సమాజం బాధ్యుల సమక్షంలో అన్మిశెట్టి జయప్రకాష్ ఘనం గా సన్మానించి జ్ఞాపికను అందచేశారు. సమాజం బాధ్యులు ఇలాంటి ఆధ్యా త్మిక కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామమని అన్మిశెట్టి కొనియా డారు. కార్యక్రమంలో జిల్లా సమాజం నాయకులు చంద్రశేఖర్, మహేష్‌స్వామి పాల్గొన్నారు.

## ఈత వనాలతో గీత కార్మికులకు ఉపాధి : ఎక్సైజ్ ఎస్ఐ

**చౌటకూరు, జూలై 22, ప్రభాతవార్త:** ఈత వనాలతో గీత కార్మికులు ఉపాధి పొందగల్గుతారని జోగిపేట ఎక్సైజ్ ఎస్ఐ విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన చౌటకూరులో ఎక్సైజ్, గీత కార్మికుల ఆధ్వర్యంలో 1 వేయి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎస్ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించిన 5 ఎకరాల భూమిలో ఈత మొక్కలు నాటామని, మొక్కలు పెరిగితే ఈత వనాలుగా మారుతుందని, ఫలితంగా గీతకార్మికులు ఉపాధి పొందుతారన్నారు. ఇదిలా ఉండగా ఎల్లమ్మ ఆలయ ఆవరణలో సైతం ఈత మొక్కలను నాటారు. కార్యక్రమంలో గీత పరిశ్రమ సహకార సంఘం అధ్యక్షులు ఖడ్గం సుధాకర్‌గౌడ్, వీరగౌడ్, హరిశంకర్‌గౌడ్, రమేష్‌గౌడ్, మురళిగౌడ్, బిచ్చగౌడ్, రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి

**జహీరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** రైతు బీమాకు అర్హులైన రైతులు (18-59 వయసు) ధరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సూచించారు. 28 జూన్ 2024వరకు భూములు రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు గతంలో రైతు బీమా కొరకు ధరఖాస్తు చేసుకోని రైతులు తమ క్లస్టర్ ఏఈఓకు ధరఖాస్తు పత్రాలను అందచేయాలన్నారు. రైతులు తమ ధరఖాస్తులను ఆగస్టు 5వ తారీఖు లోగా అందచేయాలన్నారు. ధరఖాస్తు పత్రం, భూమి పట్టా పాసుపుస్తకం జిరాక్సు, రైతు, నామిని ఆధార్‌కార్డు జిరాక్సులు, ఫోన్ నంబర్‌తో ఏఈఓకు ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

## రైతు బీమా దరఖాస్తుకు చివరి తేదీ ఆగస్టు 5

**పుల్కల్, జూలై 22, ప్రభాతవార్త:** రైతు బీమాకు అర్హులైన రైతులు (18-59 వయసు) ధరఖాస్తులు చేసుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు కలాలి అరుణ సూచించారు. 28 జూన్ 2024వరకు భూములు రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు గతంలో రైతు బీమాకు ధరఖాస్తు చేసుకోని వారు క్లస్టర్ ఏఈఓకు ధరఖాస్తు పత్రాలను అందచేయాలన్నారు. రైతులు ధరఖాస్తులను ఆగస్టు 5వ తేదీలోగా అందచేయాలన్నారు. ధరఖాస్తు పత్రం, భూమి పట్టా పాసుపుస్తకం జిరాక్సు, రైతు, నామిని ఆధార్‌కార్డు జిరాక్సులు, ఫోన్ నంబర్‌తో ఏఈఓకు ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

## రైతులు రైతు బీమా చేయించుకోవాలి : ఏవో


రైతు బీమా దరఖాస్తును పరిశీలిస్తున్న ఏఓ నాగేందర్‌రెడ్డి

**మర్కుక్, జూలై 22 (ప్రభాతవార్త):** రైతు బీమా లేని రైతులు రైతు బీమా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఎర్రవల్లి, దామరకుంట, మర్కుక్ రైతు వేదికల్లో 2024 సంవత్సరానికి గానూ రైతు బీమా నమోదు కార్యక్రమాన్ని వ్యవసాయ విస్తరణాధికారులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బీమా పథకంలో కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు వచ్చిన రైతులు, గతంలో నమోదు కానివారు మాత్రమే 18 నుండి 59 సంవత్సరాల లోపు వయస్సు గల పట్టాదారులు అర్హులని తెలిపారు. రైతు బీమా దరఖాస్తు కోసం రైతు ఆధార్, నామినీ ఆధార్, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్సు జతచేసి రైతు వేదికలో ఏఈఓలకు ఇవ్వాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే రైతులు ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదని, వారికి సంబంధించిన ప్రీమియం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ఏ కారణం చేత అయినా రైతు మరణిస్తే నామినీకి రూ.5 లక్షల బీమాను అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రజినికాంత్, విష్ణువర్ధన్, అశ్విని, రైతులు పాల్గొన్నారు.

## పట్టణంలో వాటర్ ట్యాంక్ పరిశుభ్రం

**నారాయణఖేడ్ టౌన్, జూలై 22, ప్రభాతవార్త:** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు శాసన సభ్యులు సంజీవరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్‌శెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్‌లు పట్టణంలోని ఏరియా ఆసుపత్రి ఆవరణలోని వాటర్ ట్యాంక్‌ను పరిశుభ్రం చేయించారు. వాటర్ ట్యాంకులను పరిశుభ్రం చేశాక క్లోరినేషన్ చేసినట్లు చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్ తెలిపారు.

## విద్యుదాఘాతంతో లైన్‌మెన్ మృతి

**అల్లాదుర్గం, జూలై 22, ప్రభాతవార్త:** విద్యుత్ షాక్‌తో లైన్‌మెన్ మృతి చెందిన సంఘటన అల్లాదుర్గం మెట్టుగడ్డ చౌరస్తాలో సోమవారం జరిగింది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు... అల్లాదుర్గంకు చెందిన తమన్న గారి సాయిలు, యాదమ్మ తనయుడు గణేశ్(24)కు 8 నెలల క్రితం లైన్‌మెన్‌గా విధుల్లో చేరాడు. సోమవారం ఉదయం అల్లాదుర్గం మెట్టుగడ్డ చౌరస్తా సమీపంలో 161వ జాతీయ రహదారి పక్కనఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు లైన్‌మెన్ రామకృష్ణ, గణేష్ కలిసి మరమ్మతులు చేస్తున్నారు. ఈ క్రమంలో గణేష్ విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. వెంటనే అతడిని 108 వాహనంలో జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. అల్లాదుర్గం విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఎల్‌సి తీసుకోకుండానే ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేసినట్లు విద్యుత్ అధికారులు పేర్కొన్నారు.

## సైకిల్ మోటారు చోరీ..

**న్యాల్‌కల్, జూలై 22, ప్రభాతవార్త:** ఈ నెల 17వ తేదీన మండలంలో ఓ దిన పత్రికకు విలేకరిగా పనిచేస్తున్న (వార్త కాదు) జన్వాడ మల్లారెడ్డికి చెందిన సైకిల్ మోటారు మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తి చోరీ చేశాడు. ఇందుకు సంబంధించి హద్నూర్ ఎస్ఐ రాము నాయుడు కథనం ప్రకారం... మల్లారెడ్డి ద్విచక్ర వాహనం(ఎపి 29-9240)ను వ్యవసాయ పొలం గట్టు వద్ద ఆపి చేనులో పనులు చేసుకుంటుండగా ఓ గుర్తు తెలియని వ్యక్తి అటుగా వచ్చి బైక్‌ను స్టార్ట్ చేసుకుని యదేశ్చగా వెళ్లిపోయాడన్నారు. బాధితుడు మల్లారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.